


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 204, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శనివారం - 310 - ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## రాయ్‌బరేలీ, వయనాడ్‌లో పోటీ కోసం రాహుల్‌గాంధీకి రూ. 1.4 కోట్లు ఇచ్చిన పార్టీ

అభ్యర్థులకు ఇచ్చిన పార్టీ ఫండ్ వివరాలను ఈసీకి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

రాహుల్‌కు ఒక్కో స్థానానికి రూ. 70 లక్షలు అందజేత

నటి కంగనపై పోటీ చేసిన విక్రమాదిత్యకు అత్యధికంగా రూ. 87 లక్షలు

## పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు


2

పాక్‌తో పదే పదే చర్చలు జరిపే కాలం ముగిసిందన్న జైశంకర్

పాక్‌కు తగిన విధంగా బదులిస్తామన్న విదేశాంగ మంత్రి

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 ముగిసిన కథ అన్న జైశంకర్

## టార్గెట్ కాంగ్రెస్.. మళ్లీ జనంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టే యోచన

త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్

అధినేత పర్యటన వార్తలతో కేడర్‌లో ఉత్సాహం


వివరాలు 2లో..

**హైదరాబాద్, :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోమారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేకపోయారని భావిస్తున్న కేసీఆర్.. ప్రజల్లోకి వెళ్లి రేవంత్ ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు

# భారత న్యాయ వ్యవస్థపై నాకు అత్యంత గౌరవం ఉంది

- కవిత విడుదల తర్వాత రేవంత్ వ్యాఖ్యల వివాదం
- బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం కారణంగానే బెయిల్ వచ్చిందన్న రేవంత్
- రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు


2లో

**హైదరాబాద్, :** భారత న్యాయ వ్యవస్థపై తనకు అత్యంత గౌరవం, పూర్తి విశ్వాసం వున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆగస్ట్ 29న కొన్ని పత్రికలు రాసిన కథనాలు... గౌరవనీయ న్యాయస్థానం యొక్క న్యాయపరమైన విజ్ఞతను తాను ప్రశ్నిస్తున్నాననే అభిప్రాయం తనపై కలిగేలా చేసిందనే విషయాన్ని అర్థం చేసుకోగలనని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. న్యాయ వ్యవస్థను తాను ఎంతో విశ్వసిస్తాననే విషయాన్ని మరోసారి గట్టిగా చెపుతున్నానని రేవంత్ అన్నారు. మీడియాలో వచ్చిన కథనాల పట్ల తాను బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. తనకు సంబంధం లేని వ్యాఖ్యలను తనకు ఆపాదించారని విమర్శించారు. న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అత్యున్నత గౌరవం ఉందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని దృఢంగా విశ్వసించే వ్యక్తిగా... న్యాయ వ్యవస్థను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటానని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ రేవంత్ అన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేత తరపు న్యాయవాది ప్రస్తావించగా...

## ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ

ఘటనపై శిరస్సు వంచి క్షమాపణలు చెప్పిన ప్రధాని మోదీ

శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, గౌరవనీయ వ్యక్తి అన్న ప్రధాని

గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే మనకు గొప్పది ఏదీ లేదని వ్యాఖ్య



## కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల తీరును ఆ పార్టీల కార్యకర్తలు అర్థం చేసుకోవాలని సూచన


వివరాలు 2లో..

## ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి


2

- ఇంటిని కూల్చి నిరాశ్రయులుగా చేయడం అమానవీయమని గతంలో ఖర్గే ట్వీట్
- తెలంగాణలో ఇప్పుడు అలానే జరుగుతోందంటూ కేటీఆర్ ట్వీట్
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలకాలంటూ ఖర్గేకు సూచన

**హైదరాబాద్, :** ఖర్గే గారూ... మీరు చెప్పినట్లుగా ఒకరి ఇంటిని కూల్చేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా చేయడం అమానవీయం, అన్యాయం అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణ సమీపంలో ఇళ్లను కూల్చివేసిన ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

## చంద్రబాబు.. ఇకనైనా మేల్కోండి


2

" చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి

**అమరావతి,:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. కాలేజ్ హాస్టల్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపుతోంది.

## కడప మీద ఫోకస్ పెట్టిన చంద్రబాబు, 47 మందిపై నిఘా పెట్టిన వైసీపీ, క్లైమాక్స్ లో


వివరాలు 2లో..

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలపై వైసీపీ అలర్ట్ అయ్యింది. వైసీపీకి చెందిన జడ్పీటీసీ సభ్యులపై అనేక అనుమానాలు పెంచుకున్న ఆపార్టీ నాయకులు వార్త ఇప్పుడు వారితో టచ్ లోకి వచ్చారని సమాచారం. కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డిని కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థి అని ఆపార్టీ నాయకులు ప్రకటించారు.


# అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

- కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో సీక్రెట్ కెమెరా కలకలం
- వాష్ రూంలో హిడెన్ కెమెరా ఘటనపై వెంటనే దర్యాప్తు చేయాలన్న చంద్రబాబు
- కాలేజీని పరిశీలించిన ప్రత్యేక పోలీసు బృందం



**అమరావతి,:** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విచారణ జరపాలని ఆదేశించారు. విద్యార్థినుల హాస్టల్ వాష్ రూంలో హిడెన్ కెమెరా ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలంటూ జిల్లాకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ ఇంజనీరింగ్ కాలేజికి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూనే ఉన్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడారు. విద్యార్థినుల ఆవేదన, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని వేగంగా విచారణ జరపాలని తెలిపారు. సీక్రెట్ కెమెరాల ద్వారా చిత్రీకరణ జరిగిన విషయం నిర్ధారణ అయితే, అందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది మన ఇంట్లో ఆడబిడ్డలకు వచ్చిన కష్టం అని భావించి, నిజాలు నిగ్గుతేల్చాలని పేర్కొన్నారు.

# దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు


2లో

- వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చిన పవన్ కల్యాణ్
- స్థానిక వృక్ష జాతుల మొక్కలనే నాటాలని పవన్ సూచన

కోనోకార్పస్ జాతి మొక్కలతో దుష్ప్రభావం ఉందని అరబ్ దేశాలే వద్దనుకున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్

**అమరావతి,:** దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈరోజు పవన్ కల్యాణ్ వీడియో సందేశం ఇచ్చారు. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలని, అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం చేర్చేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం.

# రాయ్‌బరేలీ, వయనాడ్‌లో పోటీ కోసం రాహుల్‌గాంధీకి రూ. 1.4 కోట్లు ఇచ్చిన పార్టీ

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి రెండు చోట్లా విజయం సాధించారు. ఈ ఎన్నికల సందర్భంగా రాహుల్‌కు పార్టీ నుంచి ఎంత మొత్తం అందిందన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి తెలియజేసింది. ఒక్కో స్థానం కోసం రాహుల్‌కు రూ. 70 లక్షల చొప్పున మొత్తం రూ. 1.4 కోట్లను పార్టీ ఫండ్‌గా ఇచ్చినట్టు తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బరిలోకి దిగిన బీజేపీ అభ్యర్థి, బాలీవుడ్ నటి కంగన రనౌత్‌పై పోటీ చేసిన విక్రమాదిత్య సింగ్ పార్టీలోనే అత్యధికంగా రూ. 87 లక్షలు అందుకున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీని ఓడించిన కిషోరీలాల్ శర్మ, కేసీ వేణుగోపాల్ (అళప్పుళ, కేరళ), మాణికం ఠాగోర్ (విరుధునగర్, తమిళనాడు), కర్ణాటకలోని గుల్బర్గా నుంచి బరిలోకి దిగిన రాధాకృష్ణ, పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ సాహిబ్ నుంచి పోటీ చేసిన విజయ్ ఇందర్ సింగ్లాకు చెరో రూ. 70 లక్షలు అందించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆనంద శర్మ, దిగ్విజయ్ సింగ్ వరుసగా రూ. 46 లక్షలు, రూ. 50 లక్షలు అందుకున్నారు. రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ సీటుకు రాజీనామా చేసి యూపీ స్థానాన్ని అట్టేపెట్టుకున్నారు. కాగా, ఎన్నికల సంఘం 2022లో చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల ఖర్చును రూ. 70 లక్షల నుంచి రూ. 95 లక్షలకు, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చును రూ. 28 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంచింది.

# పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఈరోజు నిర్వహించిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాక్‌తో పదే పదే చర్చలు జరిపే కాలం ముగిసిందని ఆయన స్పష్టం చేశారు. పాక్ మనతో ఎలా వ్యవహరిస్తే మనమూ ఆ దేశంతో అలాగే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. పాక్‌కు తగిన విధంగా బదులిస్తామన్నారు. పాక్ ఉగ్రవాద చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 ముగిసిన కథ అని వ్యాఖ్యానించారు.

జర్మనీలోని దంపతులకు జైశంకర్ హామీ

జర్మనీలో థానేకు చెందిన దంపతులకు చేదు అనుభవం ఎదురైంది. భౌతికంగా హింసించారనే ఆరోపణలతో వీరి కూతురిని జర్మనీ ప్రభుత్వం సంరక్షణ కేంద్రానికి తరలించింది. ఆ చిన్నారి 36 నెలలుగా అక్కడే ఉంటోంది. ఈ విషయాన్ని ఆ తల్లిదండ్రులు స్థానిక ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన కేంద్రమంత్రికి తెలియజేశారు. ఆ చిన్నారిని, తల్లిదండ్రులను సాధ్యమైనంత త్వరగా భారత్‌కు రప్పిస్తామని జైశంకర్ హామీ ఇచ్చారు.

# టార్గెట్ కాంగ్రెస్.. మళ్లీ జనంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మొదటి పేజి తరువాయి

అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు కూడా ఈ పర్యటన ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాభవం, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వంటి వాటితో బీఆర్ఎస్ పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. దీనికితోడు ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉనికి కోసం బీఆర్ఎస్ పోరాడుతోంది. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ వంటి నేతలు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుతున్నప్పటికీ పెద్దగా స్పందన రావడం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్ జిల్లాల పర్యటనకు రెడీ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి

మొదటి పేజి తరువాయి

మహబూబ్ నగర్ పట్టణ సమీపంలో ఇళ్లను కూల్చివేసిన ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గతంలో బుల్డోజర్ పాలనపై ఖర్గే చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం" అని ఖర్గే గతంలో ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలోనూ చట్టం, న్యాయవ్యవస్థ పట్ల తీవ్ర ధిక్కారం కనిపిస్తోందని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలో పేదలకు చెందిన 75 ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన ఈ నిరుపేదల్లో 25 కుటుంబాలు వికలాంగులవేనని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా కేటీఆర్ పోస్ట్ చేశారు. సరైన విధివిధానాలు లేని చట్టం చట్టమే కాదన్నారు. దయచేసి తెలంగాణను ఈ దేశంలో మరో బుల్డోజర్ రాజ్యంగా మారకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వండని ఖర్గేకు సూచించారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ క్షమాపణలు కోరారు. ఈ ఘటనపై తాను శిరస్సు వంచి క్షమాపణ చెబుతున్నానన్నారు. శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, ఆయన గౌరవనీయమైన వ్యక్తి అన్నారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో వద్వాన్ ఓడరేవు,ఇతర ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఛత్రపతి శివాజీని తమ పూజ్య దైవంగా ఆరాధించే వారందరి మనోభావాలు ఈ విగ్రహం కూలిపోవడం వల్ల దెబ్బతిని ఉంటాయి... అందుకే నేను క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. "మన సంస్కృతి భిన్నమైనది. మనకు గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే గొప్పది ఏదీ లేదు" అని స్పష్టం చేశారు. గత ఏడాది నేవీ డే (డిసెంబర్ 4) నాడు సింధుదుర్గ్ జిల్లా మల్వాన్ తహసీల్‌లోని రాజ్‌కోట్ కోటలో ప్రధాని మోదీ 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఈ విగ్రహం నాలుగు రోజుల క్రితం కుప్పకూలింది. అదే స్థలంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పునర్నిర్మిస్తామని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు.

# కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై 109 కేసులు పెట్టిందని, రెండుసార్లు జైలుకు పంపిందని, కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాగోల్‌లో నిర్వహించిన బీజేపీ వర్క్ షాప్‌నకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ కోసం పని చేసే వారిని కాంగ్రెస్, బీఆర్ఎస్ గుర్తించవన్నారు. ఆ పార్టీల తీరును కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. అందరికీ రుణమాఫీ చేయలేదని, ఈ అంశంపై అంతా చర్చ సాగుతోందన్నారు. అందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. ఒవైసీ విద్యా సంస్థల విషయంలో మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల టార్గెట్ తామేనని... అందుకే ఆ రెండు పార్టీలు మీరు బీజేపీతో కలిసిపోయారంటే మీరు బీజేపీతో కలిసిపోయారంటూ పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయన్నారు. మద్యం పాలసీ కేసులో జైల్లో ఉన్న కవితకు బెయిల్ రావడానికి బీజేపీయే కారణమని కాంగ్రెస్ చెబుతోందని, కానీ వ్యక్తులు, ప్రభుత్వాలు ఇచ్చే సూచనలతో కోర్టులు తీర్పులు ఇవ్వవని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ కలవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఓబీసీని దేశ ప్రధానిగా చేసింది బీజేపీయే అన్నారు. బీజేపీ ఏం చేసిందో చెప్పి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో పని చేస్తోందన్నారు.

అవమానాలను తట్టుకొని ధర్మం కోసం, దేశం కోసం నిలిచిన పార్టీ

ఎన్నో అవమానాలను తట్టుకొని, దేశం కోసం, ధర్మం కోసం నిలిచిన పార్టీ బీజేపీ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. భారతదేశం మరిన్ని ముక్కలు కాకుండా అడ్డుకున్న పార్టీ బీజేపీయేనని వివరించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంబేద్కర్ కలలకు రూపం ఇచ్చిన పార్టీ మనదేనని అన్నారు. అశాంతికి, అల్లకల్లోలాలకు కారణమైన ఆర్టికల్ 370ని రద్దు చేశామని వెల్లడించారు. నాడైనా, నేడైనా, ఏనాడైనా దేశం కోసం, ధర్మం కోసం పరితపించే ఏకైక పార్టీ బీజేపీయేనని ఉద్ఘాటించారు.

# చంద్రబాబు.. ఇకనైనా మేల్కోండి

కాలేజ్ హాస్టల్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపుతోంది. తమ జీవితాలను నాశనం చేశారని.. తమకు న్యాయం చేయాలని విద్యార్థినులు ఆందోళన చేస్తున్నారు. ఓ విద్యార్థి, విద్యార్థినిలు కలిసి కెమెరా అమర్చారని వారు ఆరోపిస్తున్నారు. హిడెన్ కెమెరాలు పెట్టిన విద్యార్థి, అతనికి సహకరించిన విద్యార్థినిపై చర్యలు తీసుకోవాల్సిందేనని విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై తాజాగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా ఈ ఘటనపై ఆయన స్పందిస్తూ.. " చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతిపక్షపార్టీపై బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వ పెద్దలు, యంత్రాంగం అంతా మునిగిపోయి పాలనను గాలికొదిలేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ సహా గవర్నమెంటు రెసిడెన్షియల్ స్కూళ్లలో కలుషితాహారం కారణంగా వందలమంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నా, వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందన అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి కొడుకే విద్యాశాఖ మంత్రి కావడంతో అసలు ఏమీ జరగలేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పిల్లలకు నాణ్యతతో, రోజూ ఒక మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద పథకాన్నీ అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారు. మరోవైపు గుడ్లవల్లేరు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు పెట్టినట్టుగా వస్తున్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. విద్యార్థుల జీవితాలను అతలాకుతలంచేసే ఘటన ఇది. చంద్రబాబుగారూ ఇకనైనా మేలుకోండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి. వారి భవిష్యత్తును పణంగా పెట్టకండి" అని ట్విట్ చేశారు.

# కడప మీద ఫోకస్ పెట్టిన చంద్రబాబు, 47 మందిపై నిఘా పెట్టిన వైసీపీ, క్లైమాక్స్ లో

మొదటి పేజి తరువాయి



కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డిని కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థి అని ఆపార్టీ నాయకులు ప్రకటించారు. బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవింద రెడ్డి కడప జడ్పీ చైర్మన్ గా ఎన్నిక కావడం ఆ పార్టీలోనే కొందరికి ఇష్టం లేదని తెలిసింది. ఇదే సమయంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవింద రెడ్డి ద్వారా భారీ ఎత్తున జడ్పీటీసీ సభ్యులకు నగదు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు ఆ పార్టీకి చెందిన జడ్పీటీసీ సభ్యులు పార్టీ పారకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఎన్నడూ లేనివిధంగా జడ్పీటీసీ సభ్యులకి ఆ పార్టీ నాయకులు నిధులు కేటాయిస్తున్నారని, విందు భోజనాలు పెడుతున్నారని, ఒక్కొక్కరికి సుమారు పది లక్షల వరకు నిధులు కేటాయిస్తున్నారని, వారిని దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వెలుగు చూసింది. కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వైసీపీకి చెందిన జడ్పీటీసీ సభ్యులు ఇతర పార్టీల్లోకి వెళ్ళిపోకుండా ఆ పార్టీ నాయకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జడ్పీటీసీ సభ్యుల్లో 49 మంది వైసీపీ నుంచి ఎన్నికైన జడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. గోపవరం మంచి మాత్రమే టీడీపీ నుంచి జడ్పీటీసీ సభ్యుడు ఎన్నికయ్యారు. ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ పదవికి ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆ జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎన్నికలు జరుగుతున్నాయి. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జడ్పీటీసీ పదవికి కూడా రాజీనామా చేయడంతో ఖాళీ అయ్యింది. పులివెందుల జడ్పీటీసీ సభ్యుడు మహేశ్వర్ రెడ్డి చనిపోవడంతో అది కూడా ఖాళీగా ఉంది. ఇప్పుడు మొత్తం 47 మంది జడ్పీటీసీ సభ్యులు వైసీపీలో ఉన్నారు. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ లో మొత్తం 47 మంది జడ్పీటీసీ సభ్యులు ఉన్నా చైర్మన్ పదవి ఎన్నిక విషయంలో వైసీపీ నాయకులకు అనేక అనుమానాలు ఉన్నాయని వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జడ్పీటీసీ సభ్యులు ఇతర పార్టీల్లోకి వెళ్ళిపోతారనే అనుమానంతో వైసీపీ నాయకులు బయపడిపోతున్నారని తెలిసింది. కోర్టును ఆశ్రయించి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు జరిపించాలని, ఎట్టి పరిస్థితులో జిల్లా చైర్మన్ పదవిని వదులుకోకూడదని వైసీపీ నాయకులు నిర్ణయించారని తెలిసింది. లేదంటే మొదటికే మోసం వస్తుందని, చాలా మంది టీడీపీలోకి జంప్ అయిపోయే అవకాశం ఉందని తెలుసుకున్న వైసీపీ నాయకులు ఆ జడ్పీటీసీ సభ్యులు పార్టీ మారకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. కడప జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట నుండి వైసీపీ టికెట్ పై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయిన విషయం తెలిసిందే. ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజీనామాతో కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు జరుగుతున్నాయి.

# అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇది మన ఇంట్లో ఆడబిడ్డలకు వచ్చిన కష్టం అని భావించి, నిజాలు నిగ్గుతేల్చాలని పేర్కొన్నారు. తద్వారా ఆందోళనలో ఉన్న విద్యార్థినుల్లో ఒక భరోసా కల్పించాలని అన్నారు. ఇక, విద్యార్థినుల ఫిర్యాదును కాలేజి యాజమాన్యం పట్టించుకోలేదనే ఆరోపణలపైనా విచారణ జరపాలని ఆదేశించారు. యాజమాన్యం నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే నేరుగా నాకు పంపండి అని చంద్రబాబు సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై ప్రతి మూడు గంటలకు ఒకసారి తనకు రిపోర్ట్ చేయాలని చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. కాగా, ఈ వ్యవహారంలో దర్యాప్తు కోసం కృష్ణా జిల్లా పోలీసులు ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందానికి గుడివాడ క్రైమ్ విభాగం సీఐ రమణమ్మ నేతృత్వం వహిస్తారని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ప్రకటించారు. ఈ బృందంలో ఐదుగురు సాంకేతిక నిపుణులు కూడా ఉన్నారు. ఈ స్పెషల్ టీమ్ గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కాలేజిని సందర్శించి దర్యాప్తుకు శ్రీకారం చుట్టింది. హిడెన్ కెమెరా ఆరోపణల నేపథ్యంలో, తాము నాన్ లినేయర్ జంక్షన్ డిటెక్టర్ (ఎన్ఎల్ జేడీ)ని ఉపయోగిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. త్వరలోనే ఈ కేసును పరిష్కరిస్తామని చెప్పారు.

# దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు

మొదటి పేజి తరువాయి

విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు.

మొక్కల జాతుల ఎంపిక కీలకం

వన మహోత్సవం కార్యక్రమంలో నాట బోయే మొక్కల జాతుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. దేశీయ జాతులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. స్థానిక వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చని అన్నారు. పర్యావరణ సమతుల్యత, మానవ ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లం అవుతామని చెప్పారు. మన దేశ భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా ఉండే అన్య జాతుల మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. వేగంగా పెరుగుతాయని, ఎవెన్యూ ప్లాంటేషన్ అని, నిర్వహణ ఖర్చులు తక్కువ అనే కోణంలో గత దశాబ్ద కాలంగా కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలను నాటారనీ అయితే వీటి వల్ల పర్యావరణానికి మేలు కంటే కూడా కీడు అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారన్నారు. అన్య జాతుల మొక్కలు- భూగర్భ జలసంపద మీద ప్రభావం చూపడంతోపాటు మనిషికి ఆరోగ్యపరంగానూ ఇబ్బందులు తెస్తాయని చెప్పారు. అరబ్ దేశాల్లో పచ్చదనం కోసం కోనోకార్పస్ జాతి మొక్కలను విరివిగా పెంచారని, అయితే తర్వాత వాటి దుష్ప్రభావం అర్థం చేసుకొని అరబ్ దేశాలే ఈ మొక్కను వద్దనుకొని నిషేధించాయని గుర్తు చేశారు. దేశంలోనూ తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌ను నిషేధించాయన్నారు. కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవం వేళ దేశీయ జాతుల మొక్కలను, అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచుదామని పిలుపు నిచ్చారు. కానుగ, వేప, రావి, చింత, ఉసిరి, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెం మారేడు, నేరేడు, దేవకాంచన, తెల్లమద్ది, మామిడి, కదంబం, జమ్మి, సీత అశోక, వెలగ, సీతాఫల వంటి ఎన్నో మనకు ఉపయోగపడే మన జాతుల మొక్కలను పెంచుదామన్నారు.

# భారత న్యాయ వ్యవస్థపై నాకు అత్యంత గౌరవం ఉంది

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ రేవంత్ అన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేత తరపు న్యాయవాది ప్రస్తావించగా... సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తాయని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలతో తమకు సంబంధం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి న్యాయస్థానాల పట్ల గౌరవంగా ఉండాలని చెప్పింది. న్యాయవ్యవస్థపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు.


# టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు

## రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, :** యాదగిరిగుట్ట(యాదాద్రి) శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి సీఎస్ శాంతి కుమారి, మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేశ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని, ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలన్న రేవంత్ రెడ్డి.. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మరోవైపు, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు ఇవ్వాలని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు సమర్పించాలన్నారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులను అర్ధాంతరంగా ఆపవద్దని స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డికి వేములవాడ రాజన్న ఆలయ అర్చకుల ఆశీర్వచనం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించినందుకు విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ ప్రణాళికలు, నమూనాపై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవలసి ఉందని వివరించగా, వెంటనే అనుమతి తీసుకుని అందుకు సంబంధించిన పనులను చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. సీఎంను కలిసినవారిలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులు ఉన్నారు.

# అడవుల్లో అడుగుపెడితే స్మగ్లర్లకు అదే చివరి రోజు





**అమరావతి,:** శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఏకో పార్కులో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఈ సందర్భంగా చంద్రబాబు, రావి వేప చెట్లను నాటారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. తనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమం వన మహోత్సవం అని తెలిపారు. వన మహోత్సవం ఎంతో మహత్తరమైన కార్యక్రమం అని.. ఏ పని చేసినా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటామని తెలిపారు. పచ్చదనం ఆవశ్యకతని విద్యార్థులంతా గ్రహించాలని అన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో పచ్చదనం 50% పెరగాలన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఏటా రెండు మొక్కలు నాటాలని సూచించారు. ఒకప్పుడు ఇంకుడు గుంతలు తవ్వితే చాలామంది ఎగతాళి చేశారని.. కానీ భూగర్భ జలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు చాలా అవసరం అన్నారు. అటవీ ప్రాంతం క్రమంగా తగ్గిపోతుందని.. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయన్నారు చంద్రబాబు. వైసిపి హయాంలో నదులు, చెరువులు, కొండలను ధ్వంసం చేశారని అన్నారు. ఇకనుండి అడవుల్లో అడుగుపెడితే స్మగ్లర్లకు అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.

# తిరుమలలో పచ్చదనం కాపాడాలి, టీటీడీ సంచలన నిర్ణయం



**అమరావతి,:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమలలో మొదటిసారి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు చూడటానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా చూసుకోవాలని, ఆ బాధ్యత టీటీడీ చూసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. ఇప్పుడు టీటీడీ యాజమాన్యం పలు నిర్ణయాలు తీసుకుంటున్నది. తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని టీటీడీ ఈవో శ్యామల రావు పిలుపునిచ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవంలో టీటీడీఈవో శ్యామలరావు, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం నాడు తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగణంలో మాను సంపంగి స్థల వృక్షం నాటారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో సీడ్ బౌల్ కాన్సెప్ట్ ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల, ఆయుర్వేద ఆసుపత్రి ఉన్నందున ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అభివృద్ధి చేస్తాం అని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వందలాది మాను సంపంగి, చందనం, సీతా అశోక మొక్కలను నాటారు.తిరుమలలో మొక్కలను కాపాడటానికి శ్రీవారి భక్తులు కూడా సహకరించాలని టీటీడీ మనవి చేసింది. మొక్కలను భక్తులు జాగ్రత్తగా చూసుకోవాలని, అప్పుడు ఆమొక్కలు పెరిగి పెద్దవి అవుతాయని పలువురు టీటీడీ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు భాస్కర్, శ్రీమతి ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్ తో పాటు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. ఐఎండీ అలర్ట్



అమరావతి: శుక్రవారం నుంచి ప్రారంభమై.. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం అంచనా వేసింది. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాలలో భారీ నుండి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. భారీ వర్షంతో పాటు, అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ మీదుగా ఏకాంత ప్రదేశాలలో గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా సెప్టెంబర్ 2వ తేదీన ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గురువారం ఉదయం మధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో శుక్రవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాధ్ తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో కూడా ఇదే తరహా వాతావరణం నెలకొని ఉంది. రాష్ట్రంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూర్మనాథ్ హెచ్చరిక జారీ చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి



**హైదరాబాద్, :** ఇరిగేషన్ శాఖ రివ్యూ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక కామెంట్స్ చేసారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ నిధులే అధికంగా దుర్వినియోగం అయ్యాయి. ఖర్చు చేసిన నిధులతో కొత్త ఆయకట్టు పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో సాగు నీటి ప్రాజెక్టు లను పూర్తి చేస్తాం. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిదికన పూర్తి చేస్తాం. దేవాదుల ప్రాజెక్టు నుండి.. భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ భూమలకు సాగు నీటిని అందిస్తాం. అలాగే రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సోనియా గాంధీ చేత ప్రారంభిస్తాం అని పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు సోర్సు గా దిగువన ప్రాజెక్టు లను నిర్మించలేము, సాగు నీరు ఇస్తామని హామీ ఇవ్వలేము. ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడం నా ధర్మం. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్.

## నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేసిన

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం నందు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థుల క్రీడా మహోత్సవం ముగింపు సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ విజేత క్రీడాకారులకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,జిల్లా క్రీడలు మరియు యువజన అధికారి ఎం.పరంధామ రెడ్డి, జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషు, తహసిల్దార్ పుల్లయ్యా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.మహిధర్, మరియు క్రీడా సంఘాల జిల్లా కార్యదర్శిలు ఆర్.రాజేంద్రప్రసాద్, మొగిలి, ఇమామ్ , కాశీ హుస్సేన్, మట్టపర్తి రమేష్ ,బరిగెల భూపేష్ , ఇంద్రాల శ్రీధర్ ,సతీష్ బాబు, గోపికృష్ణ, గమలవరపు సత్యనారాయణ, ఈ. ప్రవీణ్ కుమార్, నాగేందర్ , పిడీలు ప్రేమ్ కుమార్, యుగంధర్ , డివైఎస్ఓ ఆఫీస్ బేరర్స్ లక్ష్మణరావు, తిరుమలరావు,జిల్లా అధికారులు, ఉద్యోగులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా దేవాలయం ఆధ్వర్యంలో, శరత్ మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు



ఏటూరునాగారం,(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: శరత్ మ్యాక్సీ విజన్,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హన్మకొండ వారిచే శు క్రవారం, బాబా దేవాలయం వద్ద ,,ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రజలు, 105 మంది సద్వినియోగం చేసుకుని, వారి యొక్క కంటి శుక్లాలను, లోపాలను, అలాగే కంటి చూపుతో బాధపడేవారు, పరీక్షలుచేసుకున్నారు. కొంతమంది విపరీతంగా కంటి చూపుతో ,బాధపడేవారిలో.ఇందులో 10 మందికి ఆపరేషన్ నిమిత్తం పట్టణంలో గల, వారి వైద్యశాలపంపించారు. అంతేకాకుండా మగ్గం, ఎంబ్రాయిడరీ వర్క్ నేర్చుకుంటున్న మహిళలు కూడా పరీక్షలు చేయించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆప్తమాలిక్





డాక్టర్ లు,నవీన్ ఏటూరునాగారం ఐ గేర్ వైద్యశాల డాక్టర్ రాహుల్,కో ఆర్డినేటర్ లు,హంషాల్, సతీశ్, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్తోపాటు, ఉపాధ్యక్షుడుకుమార స్వామి, సహాయ కార్యదర్శి గంజి రమేష్,ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, ఖాతా యాదగిరి, జగదీష్, గండేపల్లి నర్సయ్య,. రెబ్బల లక్ష్మణ్, ఆకుల రాం నర్సయ్య, ఆర్ సిటీ ఫ్యాకల్టీ బషీర్, ఆనంతుల రజిత, సృజన,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా దేవాలయ ఆలయ శిఖరం వార్షికోత్సవం..


షిర్డీసాయిబాబాకు,పలు పూజా కార్యక్రమాలు.





ఏటూరునాగారం,(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండల కేంద్రంలోని,శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయ,ఆలయ శిఖరం వార్షికోత్సవం, శుక్రవారం దేవాలయం అర్చకులు, ఎల్లాప్రగడ బానుప్రకాష్ శర్మ, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ,కమిటీ ఆధ్వర్యంలో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు బానుప్రకాష్ శర్మ.. తొలుత, ఆలయ శిఖరంపై,పాలాభిషేకం, జలాభిషేకం నిర్వహించి,పూల అభిషేకం, చేసి, మామిడి తోరణాలు కట్టి,దేవాలయం యొక్క బాబా,ప్రతిమను శిఖరం చుట్టూ, ప్రదక్షిణలు చేయించారు. అలాగే ఉదయం నుండి,ఆలయంలో షిర్డీసాయి బాబా కి,ఆలయం లోపల పలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజాకార్యక్రమాలు,అర్చనలు నిర్వహించి, హారతి కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి.రమేష్, రెబ్బల లక్ష్మణ్,అటిక సతీశ్, ఆలయ పర్యవేక్షకులుయాదగిరి,ముత్తయ్య,మాధవ్ వనాగేశ్వరరావు, మహిళా భక్తులు మండలి భక్తులు, స్వాతి, లలిత, సుశీల,కమిటీసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బలవంతంగా తీసుకెళ్లి టిఆర్ఎస్ కండువా కప్పారు ! మేము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాము. !!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలోనిటిఆర్ఎస్ నాయకులు మా ఇండ్ల వద్దకు , పొలాల వద్దకు వచ్చి మమ్మలని బలవంతంగా తీసుకెళ్లి వద్దు వద్దు అంటున్న టిఆర్ఎస్ కండువా కప్పారు , కానీ మేము అందరం కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని , అందుకే నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజారెడ్డి మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ గార్ల సమక్షములో కాంగ్రెస్ పార్టీ లో చేరాము అని తెలియచేసారు. ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ నీడలోనే కొనసాగుతామని నవీన్ గుప్త నాయకత్వములోనే పని చేసి గ్రామం అభివృద్ధికీ మరియు కాంగ్రెస్ పార్టీ అబివృద్ధి కై పని చేస్తామని తెలియచేసారు . ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త , గంగపుత్ర సంఘం నాయకులు కొడాలి నాగేష్ , కాముని కిషన్ , గంగారాం , ఎంపటి కృష్ణ , కరవాల సత్తయ్య , కిషన్ , జీడిపల్లి నాగరాజు, పూస నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ , సత్తయ్య , ఈసరపు రాజు గౌడ్, బసంపల్లి ప్రభు లింగం గౌడ్ , వజ్జే శ్రీను , లస్కారి ఆంజనేయులు , సరిగారి నారాయణ , ఈసరపు శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో దేవాదుల ప్రాజెక్ట్..

### రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్.. అదనంగా సేద్యంలోకి రానున్న 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టు.



ఏటూరునాగారం(దేవాదుల)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: సస్యశ్యామలం కానున్న 7 జిల్లాలు (వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) తక్కువ ఖర్చు తో ఎక్కువ



ఆయకట్టుకునీరుఅందించేందుకు ప్రణాలికలు,తుది దశకు చేరుకున్న ఫెస్-3 పనులు 2 వేల 947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్, 20 పంప్ హౌజ్ లు పూర్తి 5 కొత్త చెరువుల నిర్మాణం తో సహా 9 చెరువుల్లో పునరుద్ధరణ.ముగింపు దశకు చేరుకున్న మరో 3 కొత్త చెరువుల నిర్మాణాలు దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ దగ్గరే ప్రాజెక్టు పై పూర్తి స్థాయిలో సమీక్ష మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమీక్ష సమావేశం నిర్వహించారు. హాజరు కానున్న జిల్లా ఇంచార్జ్



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రులు కొండా సురేఖ మరియు సీతక్కలు పాల్గొననున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి. మరియు లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యులు.



దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసింది. మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91 శాతం పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 30 న రాష్ట్ర నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు పురోగతి పై దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద నీటి పారుదల శాఖాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారూ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో సహా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండ సురేఖ, సీతక్క (అనసూయ) లతో పాటు రాజ్యసభ, లోక్ సభ, శాసన మండలి, శాసన సభ్యులు పాల్గొననున్నారు. 2004 - 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్-2, ఫేజ్-3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చు తో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా



నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిధంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినారు. తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీ ల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులునీటినిఎత్తిపోయనున్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

### 75 లక్షలతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం. 30 లక్షలతో అదనపు తరగతి గదులు. మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క

ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రాజు ను చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమావేశం



హాల్లో శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్ర అధ్యక్షతన అగ్రికల్చర్ అధికారులు. బ్యాంకర్లు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.



రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా. రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం. సహాయం చేస్తూ. రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 30 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అదనపు గదులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం వై జంక్షన్ నుండి ఏటూర్ నాగారం చాపల మార్కెట్ వరకు 75 లక్షల నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు ప్రారంభించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర్. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా. తదితరులు పాల్గొన్నారు.

# 170 నుండి 300 రోజులు వాటర్ లిఫ్ట్ చేసే విధంగా జీవో జారీ చేయాలి

### 300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడంద్వారా 60 టిఎంసిలను సేకరించవచ్చు.



ఏటూరునాగారం(దేవాదుల)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు ఇంటెక్వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ,కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు ను ప్రాధాన్యతగా గుర్తించి, త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులకు శాసన సభ్యులు కడియం శ్రీహరికృతజ్ఞతలుతెలియజేశారు. ప్రస్తుతం దేవాదుల ప్రాజెక్టు ద్వారా 170 రోజుల వరకు నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం



అనుమతి ఉందని, దీని ద్వారా 38 టీఎంసీ ల వరకే నీటిని లిఫ్టు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ పూర్తయినందున దేవాదుల పంప్ హౌస్ వద్ద 365 రోజుల నీటి లబ్యత ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు 300 రోజులు లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి జీవో ఇప్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. దీంతో దేవాదుల ఆయకట్టు కింద ఉన్నటువంటి పూర్తి ఆయకట్టు 5.57 లక్షల ఎకరాలకు కావలసిన 60 టీఎంసీ ల సాగు నీరు అందించవచ్చని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుకు ఇంకా 3వేల ఎకరాల భూ సేకరణ చేయవలసి ఉన్నందున సెక్రటరీ స్థాయి అధికారులతో రివ్యూ చేపట్టి త్వరితగతిన భూసేకరణ పనులు జరిగేలా చూడాలని కోరారు. ప్రస్తుతం ఫేజ్ 3 ద్వారా రామప్ప వరకు నీటిని లిఫ్ట్ చేస్తున్నామని తెలిపారు. రామప్ప నుండి ధర్మసాగర్ కు ధర్మసాగర్ నుండి పై రిజర్వాయర్లకు వాటర్ వెళ్లాలంటే టన్నెల్ ను ఉపయోగించాలని అన్నారు. అందుకు ధర్మసాగర్ వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ లో భాగంగా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ వరకు ఫేజ్-2లో 31 కిలోమీటర్ల మేర మెయిన్ కెనాల్ ద్వారా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ కింద 28,800 ఎకరాలు, చెన్నూర్ రిజర్వాయర్ కింద 25,200 ఎకరాలు, నవాబుపేట రిజర్వాయర్ కింద 53,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉండగా గతంలో భారీ వరదల వల్ల మరియు లైనింగ్ లేకపోవడం వల్ల మెయిన్ కాలువలో పూడిక చేరినందున పూర్తిస్థాయి నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, ఆలేరు నియోజకవర్గాల్లోని 1,07,400 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని వివరించారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి ఆర్ఎస్ ఘనపూర్ కు గండిరామారానికి లిఫ్ట్ చేస్తున్నారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్ కింద ఉన్నటువంటి డిస్ట్రిబ్యూటరీస్, మెయిన్ కాలువల్లో ఉన్నటువంటి పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనుల కారణంగా స్టేషన్ ఘనపూర్ మరియు వర్ధన్నపేట నియోజకవర్గలకు సరిగా నీరు అందడం లేదని, వెంటనే పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా 10 సంవత్సరాల క్రితం పూర్తయిన కెనాల్ కాల్వలు పలు చోట్ల పూర్తిగా పూడుకు పోయిందున పూడిక తీత పనుల పూర్తి చేస్తే పాత ఆయకట్టుకు నీరు అందుతుందని తెలిపారు. ఇట్టి పనులను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గతంలో తవ్వబడిన కాలువల అన్నింటిని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 300 రోజుల వాటర్ లిఫ్ట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. దీంతోపాటు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2026 మార్చి వరకు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.

## రామవరం విచ్చేసిన ఎంపీ రామ సహాయం కు

# మొక్కతో స్వాగతం పలికిన

### మొక్కల రాజశేఖర్ ను అభినందించి సన్మానించిన ఖమ్మం ఎంపీ ఆర్.ఆర్.ఆర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి(ఆర్.ఆర్.ఆర్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణానికి విచ్చేసిన వీరిని పచ్చని మొక్కతో స్వాగతం పలికిన మొక్కల రాజశేఖర్ ప్రకృతి హరిత దీక్షలో భాగంగా ఎంపీ తోటి మొక్కలు నాటించారు తదుపరి వీరు చేస్తున్నటువంటి ప్రకృతి సేవకి ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మొక్కల రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. తదుపరి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆకునూరు కనకరాజు వారి ఇంటి యొక్క ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి సభలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ప్రసంగిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి కార్మిక ప్రాంతం పోరాటాల గడ్డ రామవరం లో నాకు అత్యధికంగా ఓటు వేసి తనను గెలిపించి నటువంటి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు , కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆళ్ళ మురళి, తోట దేవి ప్రసన్న, గడిపెల్లి కవిత, ఐఎన్టియుసి జిల్లా నాయకులు ఎండి రజాక్ ,గౌస్ భాయ్, సత్యరాజ్, దొమ్మేటి నాగేశ్వరావు, ఆకునూరి సుప్రియ, గౌస్, హరిసింగ్ , కంపెల్లి దుర్గయ్య, పెంటరెడ్డి శీను,మల్లారపు కొమురయ్య, నాగేశ్వరరావు, కనకరాజు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రామ సహాయం ని అభినందించారు, ఆకునూరి కనకరాజు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎంపీ రఘురామిరెడ్డి ని ఘనంగా సన్మానించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం!

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండల కేంద్రంలోని శివంపేట లోని రైతు వేదికలోఏర్పాటుచేసిన సమావేశానికిముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. శివంపేట మండలంలో సుమారుగా 51 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయినాయని అన్నారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాలేవని అన్నారు. వారికి త్వరలోనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శివంపేట మండలంలోని రైతులందరికీ రుణమాఫీ అయ్యే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు యాదగౌడ్ రాజశేఖర్, వీరేశం, నాగేశ్వరరావు, పత్రల శ్రీనివాస్ గౌడ్, రాజీపేట వెంకటేశ్వర్, మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అలా వెళ్లి ఇలా వచ్చారు !

### పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో తిరిగి సొంతగూటికి చేరిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లో చేరి తిరిగి స్వంత గూటికి చేరిన గంగ పుత్ర సంఘ సభ్యులు మత్స్య కార్మిక సంఘం, బి ఆర్ఎస్ నాయకులు, కోడలి నాగేష్ ,కాముని కిషన్ , గంగారం , గర్రబోయిన నాగరాజు ,ఎంపటి కృష్ణ , పూస నాగరాజు , కరెబాల్ సత్తయ్య, కిషన్ , పూస నర్సింగరావు , ముద్దగాళ్ల సంజీవ్ ,ప్రముఖ సంఘ సేవకుడు పబ్బ మహేష్ గుప్తా అధ్యర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో తిరిగి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షలు రమణాగౌడ్ ,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య , తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ ,తాజా మాజీ వార్డు సభ్యులు కొవ్వరి వెంకటేష్ , వంజరికొండల్, కామ్లయ్యగారి లక్ష్మీనారాయణ, పంబాల సంతోష్, మండల యువజన అధ్యక్షుడు పవన్ గుప్తా, తాజా మాజీ భోజ్యా తండా సర్పంచ్ రాజు నాయక్, బిజిలిపురం తాజా మాజీ సర్పంచ్ పోచయ్య, బసంపల్లి రామా గౌడ్ ,గొట్టుముక్కల వెంకటేష్, కామ్లయ్యగారి అర్జున్, కొత్తకోట వెంకటేష్ ,నరేష్ , మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినంను విజయవంతం చేయండి

### జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా ప్రతినిధి **(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం సెప్టెంబర్ 1న అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సభ్యులందరూ పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయుటకు రావాలని జేఏసీ మహబూబాద్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ నందు జేఏసీ నాయకులు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మరియు జెఏసి చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో టిజిఓస్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకుబ్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, పి ఆర్ టి యు మహబూబాబాద్ మండల అధ్యక్షులు కల్లం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రామోజీ నాయక్, జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యాకుబ్, టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ మైస రోహిత్ కుమార్, డీఈవో రాష్ట్ర బాధ్యులు వేల్పుల శ్రీనివాస్, రికార్డ్ ఎంప్లాయిస్ నాయకులు వలబోసు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి

ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ





సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం, సహాయం చేస్తూ రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ములుగు జిల్లాలో పని చేసే ఉద్యోగులు అందరూ కూడా మంచి సామర్థ్యం నైపుణ్యాలు ఉన్నవారే పని చేస్తున్నారని అదే విధంగా తమ సామర్థ్యాలను పదును పెడుతూ నూతన ఆలోచనలు, నూతన విధానాలు పరిపాలన కి తీసుకురావాలని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులు పని చేసే ప్రాంతాలలో తలెత్తే సమస్యలను ఏ విధంగా పరిష్కరిచాలోఆలోచించాలని , అధికారులు ప్రజలకోసం చేసే మంచి పనులు చరిత్ర లో నిలిచిపోతాయని, జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి పోటీ తత్వం తో పని చేస్తూ ములుగు జిల్లాను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ జగదీశ్వర్, మెడికల్ క ప్రిన్సిపాల్ మెహన్ లాల్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు, వైద్య అధికారులు, మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై మేనేజర్ రాంపతి , ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీఓ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనూ రాజకీయజోక్యం యదాతదం

### గుర్తింపు సంఘ ధ్రువపత్రం జారీకి మోకాలడ్డుతున్నది ఎవరు. నాలుగేళ్ళ కాలపరిమితితో గుర్తింపు పత్రం జారీ చేయాలి. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్ కుమార్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు తీసిపోని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థపై ఆధిపత్యం చెలాయిస్తూ రాజకీయ జోక్యానికి పాల్పడుతోందని, ఈ విధానం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదకరంగా మారిందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. యూనియన్ కేంద్ర కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పాలకులు సింగరేణి సంస్థను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కార్మిక వాడల అభివృద్ధికి, కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించాల్సిన సియస్ఆర్ నిధులను దారి మళ్లించుకుటూ సంస్థకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగి ఎనిమిది నెలలు కావస్తున్నా గుర్తింపు ధ్రువపత్రం అందించడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తోందని, ధ్రువపత్రం జారీకి మోకాలడ్డుతున్నదెవరని ప్రశ్నించారు. నాలుగేళ్ల కాలపరిమితితో గుర్తింపు పత్రం అందించాలని డిమాండ్ చేశారు. టిజిబికెఎస్ సంఘానికి ఆరేళ్ళు గుర్తింపు హెూదాను కొనసాగిస్తే నోరుమెదపని కార్మిక సంఘాలు, రాకకీయ పార్టీలు ఏఐటీయూసీకి రెండేళ్ల కాలపరిమితి ఇస్తామంటే సంబరపడటం సరైంది కాదని, ఏఐటీయూసీ ని వదిలించుకోవడానికి జరుగుతున్న కుట్రను న్యాయపరంగా తిప్పికొడతామన్నారు. మెడికల్ బోర్డు వ్యవస్థ అవినీతికి అడ్డాగా మారిందని, రూ. 6లక్షల నుంచి రూ. 8లక్షల వసూలు చేస్తూ అనర్హులను అన్ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. పక్షవాతానికి గురై, మూడు స్టెంట్లు వేయించుకున్న ఓ కార్మికుడిని డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఫిట్ చేసి, డబ్బులు చెల్లించిన కార్మికుడు ఆరోగ్యాంగా వున్నా అన్ఫిట్ చేస్తున్న సంఘటనలు, పదవి విరమణ పొందిన కార్మికులను కూడా బోర్డు మెడికల్ చేసిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఈ అవినీతి అక్రమాలపై సిబిఐ, సిఐడి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులనుంచి సాధారణ ఉద్యోగివరకు ఈ అవినీతిలో హస్తం ఉందని, సిఎంఓ ప్రమోషన్లో కూడా లక్షల రూపాయలు చేతులు మారాయన్నారు. అనారోగ్యం బారినపడి రిఫర్ చేస్తున్న కార్మికుల వద్ద నుంచికూడా నిబంధనలు విరుద్దంగా డబ్బులు రికవరీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ తీరు మార్చుకొని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకులు మిర్యాల రంగయ్య, కె. సారయ్య, కె వీరభద్రయ్య, వై.వి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, రాంగోపాల్, జె. గట్టయ్య, రమణమూర్తి, కిష్టాఫర్, రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి ముసుగులో రాజకీయ నాయకుడిగా చలామణి అవుతున్న సాక్షి విలేఖరి

### తాగిన మైకంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వీరంగం సృష్టించిన వైనంలి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నిలువరించే ప్రయత్నం చేసిన ఆగని ఆగ్రహంలి



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** కలంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన సాక్షి విలేఖరి అదే కాలాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ నాయకుడిగా చలామణి అవుతున్న వైనం. చిట్టీల ఏజెంట్ గా, రాజకీయ నాయకుడిగా, మరోవైపు పత్రిక విలేకరిగా విభిన్న పాత్రలు నిర్వహిస్తూ ప్రజలను మరియు గౌడ కులస్తులను, వ్యాపారస్తులను భయ భ్రాంతులకు గురిచేస్తున్న ఉదంతం హత్నూర మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం హత్నూర మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు శివశంకర్ రావు మాట్లాడుతూ నిన్న ఎమ్మార్వో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమం కళ్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమంలో హత్నూర మండల సాక్షి విలేకరి ఆంజనేయులు గౌడ్ తాగిన మద్యం మత్తులో స్టేజి పైకి వచ్చి ప్రోటోకాల్ విషయంలో తెలంగాణ రాష్ట్ర అసంఘటిత కార్మిక మాజీ బోర్డు చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డిని ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతూ కిందికి దిగిపోవాల్సిందిగా వీరంగం చేశాడు. ఏదైనా ప్రోటోకాల్ విషయంలో రాసే పూర్తి స్వేచ్ఛ విలేకరులకు ఉంటుందని. అలాంటి విలేకరి రాజకీయ అవతారం ఎత్తి. ఇలా ప్రవర్తించడం విలేకరులకే కలంకం తెచ్చే విధంగా ఉందన్నారు. హత్నూర మండలంలో ఆంజనేయులు గౌడ్ చిట్టి నిర్వహిస్తూ మండలంలో కల్లు దుకాణం ఉన్న గౌడ కులస్తులతోపాటు కిరాణం యజమానులను తన దగ్గర చిట్టి వేయాల్సిందిగా వత్తిడి చేసి వేయించుకున్నాడని. చిట్టి లేపిన లబ్ధిదారులకు ఒకేసారి చెల్లించకుండా దఫాలుగా చెల్లిస్తూ వారిని ఇబ్బంది పెడుతూ గట్టిగా అడుగుతే వారి మీద ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసి కేసులు చేయించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల కాసాల గ్రామానికి చెందిన బాధితుడు దౌల్తాబాద్ ఉడిపి హెూటల్ దగ్గర నుండి కొట్టుకుంటూ రోడ్డుపైన తీసుకెళ్తే ఆయన ప్రాణభయంతో షాపులోకి వెళ్లి ప్రాణాలను కాపాడుకున్నారన్నారు. చింతల్ చెరువులోని దయాకర్ రెడ్డి అనే అతను తన పొలము చదును చేసుకోవడానికి చెరువు నుండి నల్ల మట్టిని తీసుకొని వెళ్తుంటే అతని బ్లాక్ మెయిల్ చేస్తే అతను సాక్షి ఆఫీసులో ఫిర్యాదు చేశాడన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి భూ సమస్యలతో ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చే వారిని పని కాకుండా ఆపి. వారి దగ్గరికి వెళ్లి భైరసారాలు ఆడి డబ్బులు తీసుకొని అదే పనిని ఎమ్మార్వో గారితో చేయించే వారన్నారు. ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయించి స్థానిక ఎస్ఐ గారితో క్షమాపణ కూడా చెప్పించారని అన్నారు. మండలంలో ఇసుక ,మట్టి రవాణా అవుతుంటే అక్కడికి వెళ్లి ఫోటోలు తీసి న్యూస్ రాయాల్సింది పోయి. వాహనాలను ఇతనే అడ్డుకొని డబ్బులు వసూలు చేసేవాడు అన్నారు. విలేఖరి రాజకీయం చేయాలనుకుంటే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో తెలుసుకోవాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. విలేఖరి వృత్తికి కళంకం తెచ్చే విధంగా చేసిన ఆంజనేయులుపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని అలాగే సాక్షి ప్రధాన కార్యాలయంలో ఎడిటర్ మరియు చైర్మన్ భారతి గారికి ఫిర్యాదు చేస్తామని వారన్నారు. ఇకనుండి ఆంజనేయులు విలేకరిగా పరిగణించబోమని అన్నారు. ఈ విషయాన్ని హత్నూర మండల ప్రెస్ క్లబ్ తో పాటు సంగారెడ్డి జిల్లా ప్రెస్ క్లబ్ వారికి ఫిర్యాదు చేస్తామన్నారు. హత్నూర మండలంలో ఆంజనేయులు ద్వారా మోసపోయిన మరియు నష్టపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే బిఆర్ఎస్ పార్టీని ఆశ్రయించాల్సిందిగా వారు సూచించారు. బాధితులను ఎస్పీ దగ్గరికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, పండుగ రవికుమార్, వీరేశం గౌడ్, వెంకట్ రెడ్డి, చెన్న నరసింహులు,దూడి పోచయ్య, ఆశయ్య, అర్జున్, సురేష్ గౌడ్, శంకర్, నామ్య, చెక్కరాజు, మిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న సింగరేణి జిఎం దీక్షితులు నీ ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ అగ్రనాయకత్వం శ్రేణులు ముఖ్య అతిథులుగా గా హాజరు కాగా పదవి విరమణ పొందుతున్న కొత్తగూడెం కార్పొరేట్ జనరల్ మేనేజర్ పర్సనల్ డిపార్ట్మెంట్ దీక్షితులు నీ ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ కార్మికులకు వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన జి ఏం పర్సనల్ దీక్షితులు నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శులు మిరియాల రంగయ్య, కే వీరభద్రమ్,సారయ్య, ముస్కే సమ్మయ్య,కేంద్ర కార్యదర్శులు వంగా వెంకట్, వై వి రావు, కొత్తగూడెం కార్పొరేట్ కార్యదర్శి కెవి రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్ యాదవ్,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్,రాము మరియు కార్పొరేట్ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా కేసముద్రం మండల కేంద్రం లోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేసముద్రం పట్టణం కి చెందిన సంయుక్త- సందీప్ ల కుమార్తె సాత్విక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణలో, కుమారుడు ఓం ద్వీప్ పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని,ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, సాయి గౌడ్, గాజుల రవి, గండి వీరేందర్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా తల్లాడ వెంకట రామారావు ఎన్నిక



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక వాసవి దేవాలయ ప్రాంగణంలో నూతన మానుకోట జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుని ఎన్నిక జరగగా గత కొన్ని సంవత్సరాలుగా మరిపెడ మండలానికి అధ్యక్షుడిగా చేస్తున్న తల్లాడ వెంకట రామారావును ఏకగ్రీవంగా మానుకోట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నిక అయినట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఈసీ మెంబర్ శిరుప అనిల్, ఎన్నికల కన్వీనర్ మరియు రాష్ట్ర కార్యదర్శి వంగెటి అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీదర వీరన్న మరొక సభ్యుడు ప్రతాపని పాండురంగయ్య, ఆర్యవైశ్య రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ మరియు ఎన్నికల పరిశీలకులు ఊరే లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్నిక అనంతరం ఆర్యవైశ్య మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు నాళ్ళ లక్ష్మీ నరసింహారావు ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన మానుకోట జిల్లా మహాసభ ఆర్యవైశ్య అధ్యక్షుడిగా ఎన్నుకైన తల్లాడ వెంకట రామారావును పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివ్వంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం


### ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలంలోని చండి ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ శివ్వంపేట సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి రావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో అత్యధిక స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగాలని తెలియజేశారు. అలాగే జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దపులి రవి , మండల ప్రధాన కార్యదర్శిలు అశోక్ సాదుల , సుదర్శన్ , సీనియర్ నాయకులు కొండల్ రావు , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, వెంకట్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకలు బిక్షపతి, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు భాస్కర్, ఎస్టి మోర్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.లి

## వేములవాడ ఆలయ అభివృద్ధి కొరకు 50 కోట్లు

### సీఎం రేవంత్ రెడ్డిని ఆశీర్వదించిన ఆలయ పురోహితులు



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించినందుకు విప్ ఆది శ్రీనివాస్ , ఆలయ అర్చకులు, అధికారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ ప్రణాళికలు, నమూనాపై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవలసి ఉందని వివరించగా, వెంటనే అనుమతి తీసుకుని అందుకు సంబంధించిన పనులను చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. సీఎంను కలిసినవారిలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ గారు, స్థపతి వల్లినాయగం గారు, ఈఈ రాజేష్ గారు, డీఈఈ రఘునందన్ గారు, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ గారు, ఇతర ముఖ్యులు ఉన్నారు.

## రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దు

### మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): డెంగ్యూ పేరిట దోపిడీ ఎక్కువైందని, డైలీ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులకు హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దని స్పష్టం చేశారు. కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి డెంగీ దోడిపీని నియంత్రించాలని, పేషెంట్లు ఫిర్యాదు చేసేందుకు కూడా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అయ్యే హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి



ఇరిగేషన్ శాఖ రివ్యూ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక కామెంట్స్ చేసారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ నిధులే అధికంగా దుర్వినియోగం అయ్యాయి. ఖర్చు చేసిన నిధులతో కొత్త ఆయకట్టు పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిదికన పూర్తి చేస్తాం. దేవాదుల ప్రాజెక్టు నుండి.. భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ భూమలకు సాగు నీటిని అందిస్తాం. అలాగే రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సోనియా గాంధీ చేత ప్రారంభిస్తాం అని పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు సోర్సు గా దిగువన ప్రాజెక్టు లను నిర్మించలేము, సాగు నీరు ఇస్తామని హామీ ఇవ్వలేము. ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడం నా ధర్మం. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్.

# సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం వెల్లడి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం వీరిలో 243 మంది మహిళలు త్వరలోనే ఉత్తర్వుల జారీ సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. క్రమశిక్షణతో పనిచేయాలి సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు... ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పొరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన

### తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకత్వం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డా.ఆరేపల్లి రాజేందర్ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి ప్రభుత్వానికి, హైడ్రాకు కృతజ్ఞతలు తెలియజేసి గచ్చిబౌలిలోని లీడ్ క్యాప్ టి జి ఎల్ ఐ పి సి అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేతల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, హైడ్రాకు ,




ఇండస్ట్రియల్ మినిస్టర్ శ్రీధర్ బాబు కి మరియు లీడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి ఎండి శ్రీనివాస నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రభుత్వానికి అండగా ఉంటారని ర్యాలీ గా అక్రమ కట్టడాల కుల్చివేతల ప్రదేశానికి వెళ్లి సందర్శించిన తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ. హైడ్రాకు అభినందనలు తెలుపుతూ గచ్చిబౌలిలో ఉన్న 42 ఎకరాల అక్రమ కట్టడాలను కూల్చిన విధంగానే తెలంగాణ లో ఉన్న ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్నటువంటి లిడ్ క్యాప్ భూములను పరిరక్షించి లిడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి సంస్థకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీలు తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ ని ప్రవేశపెట్టాలని 1200 కోట్లు బడ్జెట్ కేటాయించి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని మీ డిపార్ట్మెంట్ తరపున ప్రభుత్వానికి రిక్వెస్ట్ లెటర్ రాయాలని టీజీఎల్ఐపిసి జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జే. ప్రవీణ్ నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన రెండు మెగా లెదర్ పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్ కి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిధంగా మాదిగ, మాదిగ ఉప కులాల నిరుద్యోగ యువత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంఘం ఉపాధ్యక్షులు చిట్యాల మొగిలి , నాగరాజు , రాష్ట్ర కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ , ట్రెజరర్ మొలుగు రాజు , మందమర్రి లెదర్ పార్క్ ఇంచార్జీ ఆర్టిజన్ కలవల శంకర్ జమ్మికుంట లెదర్ ఇండస్ట్రీ ఆర్టిజెన్స్ రామంచ రాజారాం , కొండయ్య , వీరాస్వామి,పోశెట్టి , సంపత్ , కొమురయ్య , శ్రీను హైదరాబాద్ యోగ టీచర్ మాలాద్రి , సతీష్ , సాయి మరియు వెంకట్ పాల్గొన్నారు.

# 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు

### రిజర్వేషన్ల ఖరారు తర్వాతే నోటిఫికేషన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ బాక్స్‌లతో మూడు దశల్లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) సి.పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేశాక నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు. శాసనసభ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ ఎన్నికలకు ప్రవర్తనా నియమావళి (కోడ్) కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న డీపీవో, ఎంపీడీవో, ఎంపీవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం ఎస్ఈసీ తమ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, 32 జిల్లాల అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, డివిజనల్ అధికారులు, నియోజకవర్గాల నమోదు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడారు. ఓటర్ల ముసాయిదా జాబితాలను వచ్చే నెల 6న గ్రామ పంచాయతీల్లో ప్రచురించాలని.. అనంతరం మండల, జిల్లా స్థాయుల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని కలెక్టర్లకు తెలిపారు. ముసాయిదా జాబితాల్లో తప్పులుంటే వచ్చే నెల 13న గ్రామ పంచాయతీ అధికారులు ప్రజల నుంచి రాతపూర్వకంగా తీసుకోవాలన్నారు. సవరణల అనంతరం వచ్చే నెల 21న తుది జాబితాను



ప్రచురించాలని తెలిపారు. ఆ తర్వాత ఏవైనా మార్పులు, చేర్పులు అవసరమైతే ప్రజలు శాసనసభ నియోజకవర్గ ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే.. మార్పులు, చేర్పులతో అనుబంధ జాబితాలను విడుదల చేస్తారని.. వాటికి అనుగుణంగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలోనూ మార్పులు, చేర్పులు చేయనున్నట్లు వివరించారు. ఓటర్ల జాబితాల తయారీ, వార్డులవారీగా పోలింగ్‌స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది వివరాల సేకరణబీ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం, శిక్షణ వంటివి చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలున్నందున ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని.. ఏపీ, కర్ణాటకల నుంచి బ్యాలెట్ బాక్స్‌లు తేవాలని, వీటికోసం మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు నిర్ణయించినట్లు తెలిపారు.

#### గ్రీవెన్స్ మాడ్యూల్ విడుదల

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించిన గ్రీవెన్స్ మాడ్యూల్‌ను పార్థసారథి విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే మాడ్యూల్ ద్వారా పౌరులు ఫిర్యాదు చేయాలని.. వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని.. ఆయా ఫిర్యాదులపై కలెక్టర్లు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పార్థసారథి తెలిపారు.

#### పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ..

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉంటాయని.. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని పార్థసారథి తెలిపారు. "పార్టీ రహితంగా జరిగే ఎన్నికలైనా రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశం ఉంటుంది. ఇలాంటివాటిని అడ్డుకోవాలి. ఖమ్మం, వరంగల్‌లలో డీపీవోబీ నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఎనిమిదేసి ఎంపీడీవోబీ మంచిర్యాల, నారాయణపేటల్లో నాలుగేసి ఎంపీడీవో, మరో నాలుగేసి ఎంపీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని వెంటనే భర్తీ చేయాలి" అని పార్థసారథి అధికారులకు సూచించారు.

# గూడూరు మండల కేంద్రంలో ఆకస్మిక పర్యటన

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

గూడూరు (గౌతమ్ న్యూస్): ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు బాలికలు, బారుల వసతి గృహాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వారికి అందిస్తున్న ఆహారం వసతులు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, వసతి గృహంలో స్టడీ రూమ్, డైనింగ్ హాల్, వంట గదిని, మరుగుదొడ్లు, లను తనిఖీ చేశారు. పిల్లలకు అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకుంటున్న చర్యలు ఫీవర్ సర్వే, షెడ్యూలు ప్రకారం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు జ్వరాల నమోదు వివరాలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేసి



సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పటల్ కు చికిత్స కోసం వచ్చిన వారితో వారి అందిస్తున్న సేవలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ప్రబలకుండా ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బంది సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించడం, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలను చైతన్య పరచడం, కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి ప్రతినిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# బిజెపిలో చేరిన జార్ఖండ్ మాజీ సీఎం చంపై సోరెన్



**న్యూఢిల్లీ,:** భూ కుంభకోణం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ వ్యవహారంలో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ని ఈ ఏడాది జనవరిలో ఈడి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి పదవికి హేమంత్ రాజీనామా చేశారు. అయితే హేమంత్ సోరేన్ జైలు నుంచి విడుదలైన తర్వాత జార్ఖండ్ రాజకీయాలలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి బాధ్యతలనుంచి చంపై సోరేన్ వైదొలగడం.. మళ్లీ హేమంత్ సీఎంగా పగ్గాలు చేపట్టడం జరిగిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ అధిష్టానం పై చంపై సోరేన్ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని బహిరంగంగానే తెలిపారు. దీంతో ఆయన సొంత పార్టీ పెడతారనే ఊహాగానాలు కూడా వెలువడ్డాయి. కానీ ఆయన బిజెపి అగ్ర నాయకులతో భేటీ కావడంతో బిజెపిలో చేరతారు అనే ప్రచారం జరిగింది. స్వయంగా ఆయన బిజెపిలో చేరతనని కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే నేడు చంపై బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. నేడు రాంచీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత సమక్షంలో బిజెపిలో చేరారు.

# గుడ్లవల్లేరు కాలేజ్ ఘటన.. కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడిన ముఖ్యమంత్రి



**అమరావతి,:** కృష్ణా జిల్లా గడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్‌లో రహస్య కెమెరాలు పెట్టారనే అంశంపై జరుగుతున్న విచారణను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం ఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులను, మంత్రి కొల్లు రవీంద్రను, జిల్లా ఎమ్మెల్యేలను కళాశాలకు వెళ్లాలని ఆదేశించిన ముఖ్యమంత్రి.. ఉదయం నుంచి అక్కడ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి విచారణ సాగుతున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆందోళనను, ఆవేదనను పరిగణలోకి తీసుకుని పటిష్ట దర్యాప్తు జరపాలని ఆదేశించారు. రహస్య కెమెరాల ద్వారా వీడియోల చిత్రీకరణ జరిగిందన్న విషయంలో నేరం రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో అంతే సీరియస్‌గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఆందోళనలో ఉన్న వారికి ఒక భరోసా కల్పించాలని సీఎం ఆదేశించారు. విద్యార్థుల ఫిర్యాదును యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణపైనా విచారణ జరపాలన్నారు. కాలేజ్ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే నేరుగా తనకే పంపాలని ఆయన కోరారు. స్టూడెంట్స్ ఎవరూ అధైర్య పడవద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల పట్ల తప్పుగా ప్రవర్తించారని తేలితే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి మూడు గంటలకు ఒక సారి తనకు ఘటనపై రిపోర్ట్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వ్యవహారంపై ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు.

# ఫిన్‌టెక్‌ల కోసం కేంద్రం పలు చర్యలు తీసుకుంటుంది..



**న్యూఢిల్లీ,:** 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2024' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఫిన్‌టెక్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర సర్కార్ అనేక విధానపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో ఒకటి ఏంజిల్ ట్యాక్స్‌ను రద్దు చేయడం వల్ల.. గత పదేళ్లలో ఈ రంగం 31 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని తెలిపారు. ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంచటంతో పాటు సైబర్ నేరాలను అరికట్టే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని నియంత్రణ సంస్థలను ఆయన కోరారు. ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయటంలో ఫిన్‌టెక్ రంగం కీలక పాత్ర పోషించింది.. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. అయితే, భారతీయులు ఫిన్‌టెక్‌ను అలవర్చుకున్న తీరు అసామాన్యమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇంత వేగంగా ప్రపంచంలో ఈ రంగం ఎక్కడా విస్తరించలేదు.. ఫిన్‌టెక్ ప్రభావం కేవలం టెక్నాలజీకి మాత్రమే పరిమితం కాలే.. సామాజికంగానూ పలు మార్పులు వచ్చాయి.. ఆర్థిక సేవల విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు మధ్యనున్న అంతరాలు భారీగా తగ్గిపోయిందని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో పండగల సీజన్ వచ్చేసింది.. ఆర్థిక వ్యవస్థలోనూ అదే వాతావరణం కనబడుతుంది.. జీడీపీలో బలమైన వృద్ధి రేటు, క్యాపిటల్ మార్కెట్లు కొత్త శిఖరాలకు చేరాయి.. అలాగే, ప్రధానమంత్రి ముద్ర యోజన కింద ఇప్పటి వరకు 27 లక్షల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేసినట్లు నరేంద్ర మోడీ గుర్తు చేశారు. కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేయడంతో పాటు డిజిటల్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ఈరోజు నెంబర్ స్థానంలో ఉందని గుర్తు చేశారు. విధానపరమైన నిర్ణయాలతో పాటు సాంకేతికంగా వచ్చిన పురోగతే అందుకు సహాయ పడిందని వివరించారు. భారత ఫిన్‌టెక్ ప్రయాణంలో విధాన రూపకర్తలు, నియంత్రణ సంస్థలు, ఆవిష్కర్తల మధ్య సహకారం చాలా కీలకం..ఫిన్‌టెక్ రంగంలోని వ్యక్తులతో గత ఏడాదిగా పలు సంప్రదింపులు జరిపాం.. కలిసికట్టుగా ముందుకు వెళ్లడానికి తాము చేస్తున్న కృషికి ఇది ఉదహరణ అని శక్తికాంత్ దాస్ అన్నారు.

# ఏదేమైనా జగన్ వెంటే ప్రయాణం.. ఆ ప్రచారం అవాస్తవం




**అమరావతి,:** 10 మంది రాజ్యసభ సభ్యులు బయటకి వెళ్లిపోతున్నారు అనే ప్రచారం అవాస్తవమని వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు. ఒకరిద్దరు బయటకి వెళ్లినా మాకు నష్టం లేదన్నారు. మిగిలిన వాళ్లం పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పని చేస్తామన్నారు. మా గురించి మేము ఇలా చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పదవి అంటే బాధ్యత, త్యాగంతో కూడుకున్నదని ఎంపీ తెలిపారు. రాజకీయాన్ని, పదవులను స్వార్థం కోసం వాడుకుంటే నష్టపోతారని వెల్లడించారు. ఈరోజుల్లో పార్టీలు నడపడం చాలా కష్టసాధ్యం అవుతుందన్నారు. అన్ని అనుకున్నట్టే అవ్వాలంటే రాజకీయాల్లో కుదరదన్నారు. వ్యక్తిగత స్వార్థాలు ఉంటే రాజకీయాల్లో ఉండకూడదని ఆయన వివరించారు. జగన్ సామాన్యుడి గురించి ఆలోచించే వ్యక్తి అని.. ఎవరికి సహాయం అవసరమో వాళ్ల కోసం జగన్ పార్టీ పెట్టాడన్నారు. ఏదేమైనా జగన్ వెంటే ప్రయాణం చేద్దాం అనే రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ అయోధ్య రామిరెడ్డి స్పష్టం చేశారు. మోపిదేవి అంటే మాకు ఇష్టమని.. ఆయనకి మరింత బలం ఇవ్వడానికే ప్రయత్నించామన్నారు. ఎమ్మెల్సీ, మంత్రి, రాజ్యసభ వంటి పదవులు ఆయనకి ఇచ్చామన్నారు. ఇబ్బందులు ఉన్నాయని పార్టీలు మారిపోతే విలువలు ఉండవన్నారు. ఇబ్బందులు ఉన్నా జగన్ వెంటే ఉంటా.. ఉండాలని ఎంపీ తెలిపారు. మాకు పదవి వచ్చింది వైసీపీ వల్లేనని.. ఇదే బాధ్యతతో ఉంటానన్నారు. వ్యక్తిత్వ హననం చేసి మాపై వార్తలు ప్రచారం చెయ్యవద్దని ఎంపీ అయోధ్య రామిరెడ్డి కోరారు.

# బుధరావుపేటలో మెగా వైద్యశిబిరం



ఖానాపురం **(గౌతమ్ న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల, ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఆధ్వర్యంలోఖానాపురం మండలం బుధరావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలోమెడికల్



కళాశాల నర్సంపేట ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్ ప్రారంభించడం జరిగింది. నర్సంపేట పట్టణంలో నూతనంగా ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఏర్పాటుచేసిన తర్వాత ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలానే సదుద్దేశంతో కళాశాల ప్రత్యేక వైద్యునిపుణుల సహాయంతో బుదరావుపేట గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఐ.ప్రకాష్ జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి నర్సంపేట గారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ నర్సంపేటలో ఉండడం ఈ ఆరోగ్య సమస్యకైనా ప్రత్యేక వైద్య నిపుణులచే చికిత్స చేసుకోవడం జరుగుతుందని ఈ ఏరియా ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల గురించి వరంగల్ ఎంజీఎం పోవలసిన అవసరం లేదని నర్సంపేట మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని వినియోగించుకోవాలని కోరారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగు చికెన్ గున్యాలాంటి వైరల్ ఫీవర్ వాంతులు విరేచనాలు, తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరడం జరిగింది, అనంతరం డాక్టర్.పూనమ్ కుమారి ఝా, ప్రొఫెసర్, హెచ్ ఒ డి, ఎస్ పి ఎం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట క్యాంపు ఇంచార్జి గారు మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలని కోరడమైనది. అసోసియేట్ ప్రొఫెసర్ సుజాత ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ వైద్య నిపుణుల సేవల పొందాలని అన్ని రకాల వ్యాధుల స్పెషలిస్ట్ లు ఉండడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ హెల్త్ క్యాంపులోసుమారు 221 మంది ప్రజలు పాల్గొన్నారు . జనరల్ మెడిసిన్ 130మంది ఆర్థోపెడిక్ 61 మంది కంటి సంబంధించిన 17 మంది ఇఎన్ టీ 4జనరల్ సర్జన్ 1పీడియాట్రిక్ 3 గైనిక్ సంబంధించిన వారు 5డెంటల్ సంబంధించిన వారుఆరోగ్య సేవలు పొందారు. ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజన్న ఆర్థోపెడిక్ డాక్టర్ అఫ్రిన్ షాన్వాజ్ ఆప్తమాలజీ, డాక్టర్ స్వాతి డెంటల్ డాక్టర్ వెంకట యాదవ్ ఆర్తో డాక్టర్ మనోజ్ఞ గైనిక్ డాక్టర్ రాజు నాయక్ జనరల్ సర్జన్ డాక్టర్ విజయ్ పాల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ సుభాన్ భాషా పీడియాట్రి క్ తండ విజయ్ కుమార్ హెల్త్ ఎడుకేటర్,మార్త,అలాగే వైద్య శిబిరంలో ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యులు పాల్గొని పలు రకాల ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. ఆయుష్ డిపార్ట్మెంట్ వారు డాక్టర్ మైదం రాజు ఆయుష్ డిస్టిక్ ఇంచార్జీ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ సేవలతోపాటు ఆయుష్ సేవలు కూడా పొందాలని ప్రాంత ప్రజలను కోరారు.బుధరావుపేట ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత ,డాక్టర్ పర్వీన్ మినాజ్ మెడికల్ ఆఫీసర్ జి రాజు, డిపిఎం సజయ్ ప్రియాంక శైలజ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్యఫార్మసిస్ట్ శ్రీనివాస చారి , హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ,హెల్త్ అసిస్టెంట్స్



,గొ డిషాల భాస్కర్ ,రాంప్రసాద్ రెడ్డి ,బద్రు నాయక్ ,జ్యోతి, భార్గవి, ప్రతిభ ఆశాలు జ్యోతి ,శాంత ,భవాని, విజయ రమ, నీల బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాకల్పనలో ఈ వివక్ష ఏంటి



ఆధునిక యుగారంభంలో యూరప్‌లో వచ్చిన పారిశ్రామిక విప్లవ ఫలితాలతో మిగులు ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఆసియా, ఆఫ్రికా దేశాలకు వచ్చిన యూరోపియన్లు, మనదేశంలో కూడా వలస రాజ్యాలు స్థాపించుకొని వ్యాపార, రాజ్యపాలనతో పాటు ఆంగ్ల విద్యను పరిచయం చేసినా, ఆంగ్లేయులు ఎక్కడ కూడా విద్యా సౌకర్య సదుపాయాలలో ఎలాంటి కుల, మత వివక్ష చూపలేదు. కానీ 1990 దశకంలో ఆంక్షలు లేని ప్రపంచ వాణిజ్యాన్ని ఏర్పర్చాలనే తలంపుతో తెచ్చిన డంకెల్ ప్రతిపాదనలను 1994లో మనదేశం అంగీకరించడంతో ప్రపంచవ్యాప్తంగా సరళీకృత ఆర్థిక విధానాలతో పాటు స్వేచ్ఛ, వ్యాపార, వాణిజ్య విధానాలు ఏర్పడి ఉత్పత్తి రంగంతో పాటు విద్య కూడా లాభాలను ఆర్జించే ఒక వ్యాపార సరుకుగా మారడం ఆరంభమైంది. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక ఉత్పత్తి, వ్యాపార, వాణిజ్య, సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి విద్యారంగంలో ప్రవేటు విద్యాసంస్థల ప్రవేశం వేగవంతం కావడంతో ప్రభుత్వ పాఠశాలలు తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం, సరిగ్గా ఇక్కడే కామన్ స్కూల్ విధానం పటిష్టం చేయాల్సిన సందర్భంలో కులాల పేరుతో ప్రత్యేక గురు'కుల' పాఠశాలల ఏర్పాటుకు పూనుకున్నారు. ఇవి మొదట్లో మంచి ఫలితాలను ఇచ్చినప్పటికీ రాను రాను ఇవే ఒక ఆధునిక 'విద్యా వివక్ష' ప్రతిరూప కేంద్రాలుగా రూపాంతరం చెందడం ఆక్షేపణీయం.

## సౌకర్యాల లేమిలో కూడా..

రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల అధ్వర్యంలో కులం, మతం ఆధారంగా దాదాపు వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. పేద పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడాన్ని ఎవరు కాదనరు.. కానీ కులం, మతం ఆధారంగా సౌకర్యాలు కల్పించడం ఏ మేరకు సమానత్వం సాధించడానికి దోహదం చేస్తుందనేదే ప్రశ్న. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలపై, గురుకులాల్లో చదివే పిల్లలపై వెచ్చిస్తున్న ఖర్చులో భారీ వ్యత్యాసం ఉన్నది. పెరిగిన ధరల అధారంగా గురుకులాల్లో చదివే విద్యార్థిపై సంవత్సరానికి లక్ష అరవై వేల రూపాయలు ఖర్చుచేస్తుండగా, సాధారణ పాఠశాలల్లో చదివే విద్యార్థిపై కేవలం యాభై వేలు మాత్రమే ఖర్చుచేస్తున్నారు. ఇక్కడ విశేషమేమిటంటే గురుకులాల్లో చదివే పిల్లల కంటే, సాధారణ పాఠశాలల్లో చదివే పిల్లల కుటుంబాలు మరింత వెనుకబడిన నిరక్షరాస్యతా కుటుంబాలే అనేవి అంగీకరించాలి. సకల సౌకర్యాలు ఒక వైపుంటే సౌకర్యాల లేమిలో కూడా వారు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. కొన్ని పాఠశాలలు 10/10 జీపీఏతో పాటు 100 శాతం ఉత్తీర్ణతతో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏమాత్రం తీసిపోవడం లేదు. ఇలాంటి పాఠశాలల విద్యార్థులకు గత నెల రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానం చేయడం ఎంతో అభినందనీయం.

## గురుకుల విద్యార్థులతో పోల్చితే..

కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం, గడచినా మూడేళ్లలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు (4,41,559) గణనీయంగా పడిపోయి ప్రవేటు బడుల్లో దాదాపు ఏడు లక్షల నమోదు పెరిగిందని ప్రకటించింది. ఇది ప్రభుత్వ విద్యపై ప్రమాద ఘంటికలను సూచిస్తున్నది. మరొకవైపు ప్రచారంలో ఎంత కృత్రిమ డిమాండ్ సృష్టించినా, వివిధ సంక్షేమ గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 1,34,174 ఖాళీలు మిగిలిపోయినవి. వీరిపై చేస్తున్న ఖర్చు మిగిల్చే అవకాశం లేకపోవడంతో ప్రయోజనం లేకుండానే 2,147 కోట్ల వ్యయం వృథా అయినట్టయింది. విద్యా సౌకర్యాలలో అధునాతన భవనాలు ఒకవైపు, మరుగుదొడ్లకు వెతికే స్థితి మరోవైపు, మూడు పూటల పౌష్టికాహారం ఒకవైపు ఒకపూట భోజనం మరోవైపు,కాస్మోటిక్ చార్జీలు, బూట్లు, టై బ్యాగులు ఒకవైపు, తలనూనె లేని చింపిరిజుట్టు, తెగిపోయిన స్లిప్పర్లు, చినిగిపోయిన బ్యాగులు మరోవైపు, ఇరవైనాలుగు గంటలూ ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఒకవైపు, ఎనిమిది గంటల పాఠశాలలు మరోవైపు.. ఇలా సాధారణ పాఠశాలల్లో చదివే విద్యార్థులను, గురుకులాల్లో చదివే విద్యార్థులతో పోల్చితే అధికారిక వివక్షకు గురికాబడుతున్నారు.

## కులవివక్ష కనుమరుగవుతున్న సమయంలో..

కులవివక్ష భౌతికంగా అమలవుతున్నప్పుడు కూడా ఆంగ్లేయుల పాలనా కాలంలో విద్యా సౌకర్యాలలో వివక్షలేదు. అలాంటిది ఆధునిక కాలంలో కుల వివక్ష భౌతికంగా కనుమరుగు అవుతున్నపుడు విద్యాసౌకర్యాల కల్పనలో అధికారిక వివక్షను వికసింపచేసి, స్థిరపరచడం సమాజానికి ఆమోదయోగ్య పరిణామం కాదు. రాజ్యాంగంలోని అర్టికల్ 45 ప్రకారం కనీసం పదవతరగతి వరకు నిర్బంధ ఉచిత, అంతరాలులేని ఆధునిక విద్యను కులమతాలకు అతీతంగా అందరికి సమానంగా అందించడం ప్రభుత్వ విధిగా ఉండాలి. అప్పుడే సమాజంలో అంతరాలు కుదించబడి నవసమాజం వికసితమౌతుంది. ప్రభుత్వ చల్లని దీవెనలకు ఆతృత పడే వారి సలహాలతో పాటు ముంచుకొచ్చే ముప్పును ముందుగానే హెచ్చరించే వారి సూచనలను ముందుగా పరిగణలోకి తీసుకుని విద్యా ప్రణాళికలు తయారుచేసి అమలు చేసినపుడే వివక్ష లేని ఆధునిక సమాజ నిర్మాణం కోసం చేసిన విద్యావ్యయ ఫలితాలు ఫలప్రదమౌతాయి.

# బంగ్లా జమాతేపై నిషేధం రద్దు!

మతోన్మాద జమాత్-ఎ-ఇస్లామీ పార్టీపై ఉన్న నిషేధాన్ని బుధవారం నాడు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది. ఆ పార్టీ, దాని అనుబంధ విద్యార్థి విభాగానికి చెందినవారు ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్నారంటూ ఆగస్టు ఒకటవ తేదీన నాటి అవామీలీగ్ ప్రభుత్వం నిషేధం విధించింది. తరువాత నాలుగు రోజులకే హసీనా ప్రభుత్వ పతనం, ఆమెను బలవంతంగా మిలిటరీ అధికారులు మనదేశానికి పంపటం తెలిసిందే. తమ దర్యాప్తులో అలాంటి రుజువులేమీ లేవని తేలినందున నిషేధాన్ని ఎత్తివేసినట్లు యూనస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిణామం తరువాత తమ పార్టీ నమోదును రద్దు చేస్తూ గతంలో ఒక హైకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి పునరుద్దరించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేయ నున్నట్లు జమాయతే ప్రకటిం చింది. బంగ్లాదేశ్లో జమాతే ఇస్లామీ ఒక వివాదాస్పద సంస్థ. బ్రిటీష్ ఇండియాలో 1941లో ఏర్పడిన ఈ సంస్థ బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని వ్యతిరేకించటమే గాక పాకిస్తాన్తోనే కలసి ఉండాలనే వైఖరి తీసుకుంది. విముక్తి కోసం పోరాడినవారి మీద దాడులు, హత్యలకు పాల్పడింది. దాంతో ముజిబుర్ రహమాన్ ప్రభుత్వం 1972లో దాన్ని నిషేధించింది. ముజిబుర్ హత్య తరువాత అధికారానికి వచ్చిన జియావుర్ రహమాన్ ప్రభుత్వం దాన్ని ఎత్తివేసింది.జమాయతే పార్టీ కార్యకలాపాలు లౌకిక వ్యవస్థ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నందున దాని రిజిస్ట్రేషన్ను రద్దు చేయాలని కోరుతూ 2009లో దాఖలైన పిటీషన్పై 2013లో హైకోర్టు విచారించి ఆమోదించింది. అప్పటినుంచి అది ఎన్నికల్లో నేరుగా పాల్గొనటం లేదు. బంగ్లాదేశ్ నేషనలిస్టు(బిఎన్పి), ఇతర పార్టీల కూటమిలో భాగస్వామిగా ఉంటూ అవామీలీగ్ను వ్యతిరేకిస్తున్నది. అయితే అవామీలీగ్ అణచివేత చర్యల కారణంగా జమాయతేతో చేతులు కలిపినప్పటికీ దానితో సంబంధాలను వ్యతిరేకించే శక్తులు కూడా బిఎన్పిలో ఉన్నాయి.గతేడాది కూడా సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసినప్పటికీ దాని ప్రతినిధులు కోర్టుకు రాని కారణంగా కొట్టివే శారు. ఇప్పుడు రిజిస్ట్రేష న్ను పునరుద్దరించేందుకే అవకాశాలున్నాయి. ఒక వేళ అదే జరిగితే జమాతే వచ్చే ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీకి దిగటం ఖాయం. షేక్ హసీనా ప్రభుత్వానికి, ఆమె పార్టీకి మద్దతిచ్చిన కారణంగా ఆమె పతనం తరువాత బంగ్లాదేశ్లో భారత వ్యతిరేకత పెద్దఎత్తున ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. హసీనా దౌత్య వీసాను



ప్రభుత్వం రద్దు చేసింది.హత్యతో సహా అనేక కేసులను నమోదు చేసింది. దీంతో ఆమెను తమదేశానికి అప్పగించాలన్న డిమాండ్ను అక్కడి అవామీలీగ్ వ్యతిరేక పార్టీలు పదేపదే డిమాండ్ చేస్తున్నాయి. ఆమె గురించి నరేంద్రమోడీ సర్కార్ మౌనంగా ఉండటంతో సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. అవామీలీగ్ ఇతర పార్టీనేతల మీద కూడా కేసులు నమోదు చేయటమేగాక ఇప్పటివరకు ఇద్దరు మాజీ మంత్రులను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్-మనదేశం మధ్య 54వరకు చిన్నా పెద్ద నదులు ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బంగ్లాదేశ్లో అనేక చోట్ల వరదలు వచ్చాయి.పది లక్షల మంది పౌరులు ప్రభావితమయ్యారు. దీని వెనుక భారతహస్తం ఉందని, అక్కడి రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసిన కారణంగానే ఇదంతా జరిగిందనే ప్రచారం జరుగుతోంది. త్రిపురలోని గోమతి నది మీద ఉన్న డంబూర్ డామ్ నిండిపోయిన కారణంగా నీటిని దిగువన ఉన్న బంగ్లాదేశ్వైపు విడుదల చేయటం మినహా మరొకమార్గం లేదు. అదే జరిగింది, దాన్ని కావాలనే విడుదల చేసినట్లు మనదేశం మీద వ్యతిరేకతను రెచ్చగొడుతున్నారు. అక్కడి మన వీసా జారీ కార్యాలయాల్లో తమ పౌరులకు వీసాల జారీని కావాలనే జాప్యం చేస్తున్నారంటూ అనేక మంది నిరసన ప్రదర్శనలకు దిగారు.హసీనా ప్రభుత్వ పతనం తరువాత మనదేశం సిబ్బందిని తగ్గించిన కారణంగా ఆలస్యం జరుగుతున్నది. ఈ పరిస్థితిని కూడా మనదేశం మీద వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకకు కొన్ని శక్తులు చూస్తున్నాయి. బంగ్లాదేశ్ యువతలో ఉన్న ఆగ్రహానికి దేశ ఆర్థిక పరిస్థితి కూడా ఒక కారణం.విదేశీ చెల్లింపుల సమస్యలతో పాటు ఇటీవల వచ్చిన వరదలు కూడా గోరుచుట్టు మీద రోకటిపోటులా మారాయి. ఆగస్టు 21వ తేదీ నాటికి విదేశీ మారకద్రవ్య నిల్వలు 20బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. మొత్తంగా మరో 11బిలియన్ డాలర్లు అవసరం కాగా డిసెంబరు నాటికి కనీసం 8బిలియన్ డాలర్లు అవసరమని అంచనా వేసి ఐఎంఎఫ్తో సహా వివిధ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు.అక్కడి జనం షేకహేసీనా గద్దె దిగాలని మాత్రమే కాదు, తమ పరిస్థితి మెరుగుపడాలని కూడా కోరు కుంటున్నారు. అది జరగకపోతే మరోసారి ఆందోళన మరోరూపంలో జరగటం ఖాయం.

## గెలుపు అంటే ఎంపీలు, ఎమ్మెల్యేలు గెలవడమే కాదు



**హైదరాబాద్, :** గెలుపు అంటే ఎంపీలు, ఎమ్మెల్యేలు గెలవడమే కాదని, ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు అందులో ఒకరు తెలంగాణ నుంచి గెలిచారు. మరొకరు గుజరాత్ నుంచి గెలిచారని, గుజరాత్ లో పార్టీ అధికారంలోకి వచ్చింది.. తెలంగాణలో ఎందుకు అధికారంలోకి రాలేకపోతున్నామన్నారు ఈటల రాజేందర్. 46 ఏళ్ల తర్వాత తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలు గెలిచామని, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటు షేర్ తేడా కేవలం 4 శాతం మాత్రమే అని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీ ఎన్నికల్లో పెట్టిన ఎఫర్ట్ పెట్టాలని, అన్ని లోకల్ బాడీ ఎన్నికల ప్రాధాన్యత గుర్తించాలన్నారు. కేసీఆర్ ఛీ అనిపించుకోవడానికి ఆరేళ్ళు పట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో ఛీ కొట్టించుకోవడానికి 9 నెలలు కూడా పట్టలేదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తెలంగాణా ప్రజల విశ్వాసం కోల్పోయాయని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి తొలి ముఖ్యమంత్రి అయినట్లు మాట్లాడుతున్నారని, తాత్కాలికంగా విజయం సాధించవచ్చన్నారు ఈటల రాజేందర్. అంతేకాకుండా..'సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్న వారికి ఎన్ కన్వెన్షన్ మాత్రమే మీకు కనిపిస్తుంది. హస్మత్ చెరువు కింద 120 మంది పేదలకు నోటీసులు ఇచ్చారు. ఫిరంగి నాల ముసుకుపోయింది. చెరువుల్లో ఉన్న భూములన్నీ ప్రభుత్వ భూములు కావు. పేదల ఇండ్లు కులగొట్టడం మీ తరం కాదు. పేదల జోలికి వస్తే ఖబడ్దార్. ప్రత్యామ్నాయంగా ఇండ్లు కట్టించు ఇచ్చి మాట్లాడాలి. రేవంత్ రెడ్డి ప్రజాక్షేత్రంలో తేలిపోవడం ఖాయం. రేవంత్ రెడ్డి చిట్టా రాస్తున్నాం.. సందర్భం వచ్చినప్పుడు బయటకు తీస్తాం. తెలంగాణ వాళ్లకు పాలించడం చేతకాదని హేళన చేసేవాళ్ళు.. రేవంత్ రెడ్డిని చూస్తే అదే నిజం అనిపిస్తుంది. రేవంత్ రెడ్డి కి న్యాయ స్థానాలను గౌరవించడం కూడా తెలియదు. సుప్రీం కోర్టు తీర్పు పై సిఎం హోదాలో మాట్లాడటం బాధాకరం.' అని ఈటల రాజేందర్ అన్నారు.

### బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం..

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. రేపటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు, దక్షిణ ఒడిశాతో పాటు తెలంగాణ ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. సముద్రంలో భారీగా అలలు వస్తాయని, మత్స్యకారుల వేటపై నిషేధం విధించారు. ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురవనున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు అక్కడక్కడ ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. అల్పపీడనం కారణంగా తెలంగాణ రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నేటి నాలుగు రోజులపాటు రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. నేడు తేలికపాటి నుంచి మోస్తరు.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రేపు భారీ వర్షాలు కురిసే సూచన ఉండటంతో రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రేపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ చెప్పింది.

## 2026 మార్చిలో దేవాదుల ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం..



ములుగు జిల్లా దేవాదుల ప్రాజెక్టును మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 2026 మార్చిలో దేవాదుల ప్రాజెక్టును ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. సోనియా గాంధీ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేస్తామని ఆయన వెల్లడించారు. ఇరిగేషన్ శాఖను అడ్డుపెట్టుకొని దోపిడీకి కేసీఆర్ పాల్పడ్డారని, ప్రతీ ప్రాజెక్టులో వేల కోట్ల స్కాం జరిగిందని ఆయన ఆరోపించారు. 1.81 లక్షల నిధులు కేసీఆర్ హాయంలో ఖర్చుపెట్టారని, 14వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉంచారన్నారు. కమిషన్ల కక్కృత్తి కొరకు ప్రాజెక్టులు కట్టారని, కాళేశ్వరం, పాలమూరు, దేవాదుల, సీతారామ అన్నిట్లో దోచుకున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ గ్రామీణ ముఖ చిత్రం మార్చడం మా లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఎకరాకు నీళ్ళు అందిస్తామని, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేసారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత గడువులోపు దేవాదుల పూర్తి చేసి, 5.57 లక్షల ఎకరాలకు నీళ్ళు అందిస్తామని, సమ్మక్క బ్యారేజ్ కట్టడం వల్ల దేవాదుల ద్వారా 300 రోజులు, 60 టిఎంసిల నీళ్ళు లిఫ్ట్ చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్. అంతేకాకుండా..'ఉమ్మడి వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేసీఆర్ కు అవగాహన లేకుండా తీరని అన్యాయం చేశారు. వాటిని మేము సరిచేస్తూ వస్తున్నాము. సీతారామ ప్రాజెక్టుకు 67 టిఎంసి లు కేటాయించేలా సిడబ్ల్యూసి తో చర్చలు జరుపుతున్నాం. సమ్మక్క సారక్క బ్యారేజ్ ఎన్వోసీ కోసం ఛత్తీస్గఢ్ ను ఒప్పిస్తాం. ఉత్తుత్తి హామీలు మేము ఇవ్వము, చెప్పింది చేసి తీరుతాం. ఫార్మ్ హౌజ్ లో కూర్చొని నిర్ణయాలు తీసుకోము. 24 గంటలు ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటాం. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లిస్తాం. ధరలు పెరగడంతో భూసేకరణ ఇబ్బందిగా మారింది. పారదర్శకంగా భూసేకరణ చేస్తాము. ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక ఐఏఎస్ అధికారిణి నియమిస్తున్నం. ఇరిగేషన్ శాఖ బలోపేతం కోసం 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను నియమించాము. 1800 లస్కర్లను తీసుకోబోతున్నాం. ఆపరేషన్ మైంటెనెన్స్ కోసం1100 కోట్లు కేటాయిస్తాము. అన్ని ప్రాజెక్టులకు డిసిల్టింగ్, డీసెడిమెంట్ అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి చేయబోతున్నాం' అని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

## 'టీటీడీ' తరహాలో యాదాద్రి గుడి బోర్డు: సీఎం రేవంత్



హైదరాబాద్: యాదగిరిగుట్ట దేవాలయం అభివృద్ధిపై అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి గుడి అభివృద్ధి పనులపై సీఎం శుక్రవారం (ఆగస్టు30) సచివాలయంలో రివ్యూ చేశారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు ఇవ్వాలని సీఎం అధికారులను కోరారు. భక్తుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన వివరాలు అందించాలని ఆదేశించారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు అర్ధంతరంగా వదిలేయడానికి వీళ్లేదని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్లాలని సీఎం సూచించారు

# మానవత్వ పరిమళం



చాలామంది స్వార్థ ప్రయోజనాల కోసమో, వ్యాపార లావాదేవీల కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో మనుషులతో సంబంధాలు మంచిగా ఉండాలని కోరుకుంటారు. ఇలాంటి సంబంధాల వల్ల మనుషుల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు ఉండవు. అందుకే మానవులంతా ఒకే జాతిగా ఐక్యతతో, అభివృద్ధి సాగించే దిశలో ఉండేటట్టు ఉండాలి. మానవత్వం, జాలి, దయ, క్షమాగుణం, దానగుణాలు మనుషులకు సహజగుణాలుగా ఉండాలి. ఇవన్నీ ఉండి సాటి మానవులకు అవసరమైనప్పుడు సాయం చేస్తుంటే చాలు, అదే మనుషుల మధ్య మంచి సంబంధాలకు దారి తీస్తుంది. కష్టాల్లో ఉన్నపుడు వారి కన్నీళ్లను తుడిచి వారికి అవసరమైన సాయం చేసినప్పుడే మనం మనుషులుగా మిగులుతాం. మానవత్వంతో మెలగడమంటే ఇదే. మానవుడు సంఘజీవి. దానివల్లనే మానవులమధ్య సంబంధాలు, బాంధవ్యాలు బలంగా ఉంటాయి. పరస్పర సహాయ సహకారం లేకుండా మనుగడ సాగించడం అసాధ్యం. మానవ సంబంధాలనేవి పటిష్టంగాను, పవిత్రంగాను ఉంటే మానవ ప్రగతి ఇతోధికంగా పెరుగుతుంది. అవి ఒకవేళ అపవిత్రాలు కళంకితాలుగా ఉంటే మాత్రం మానవ మనుగడ ప్రగతిపథంవైపుకు కాదు, అసలు నడకనే కుంటు పడుతుంది. మనుషుల మధ్య ఏర్పడే మానవ సంబంధాలు మానవత్వంతో ముడిపడి ఉండాలి. విచక్షణ, ఆలోచనాశక్తి ఉన్న మానవుడు మానవీయ విలువలతో సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలి. అపుడే బాధలు లేని సుఖమయ జీవితం సాధ్యమవుతుంది. కేవలం రక్తసంబంధం ఉంటేనే వారితో మంచి స్నేహసంబంధం కలిగి ఉండడం కాక ప్రతి మనిషిని స్నేహహస్తంతో స్వాగతించాలి. కేవలం మానుషులనే కాక ఇతర జంతుకోటిని కూడా ప్రేమతోనే మచ్చిక చేసుకోవాలి. మనుషులతో పాటు ఎన్నో విధాలుగా సహాయం అందించే జంతుప్రాణి కూడా మనకు అవసరమైనదే. ప్రకృతి అంతా సమతౌల్యతతో ఉండాలంటే మానవులే కాక చెట్టు చేమలతో పాటుగా జంతుజాలం కూడా మంచి మనుగడ సాగించాల్సిందే. అప్పుడే మానవాళి ప్రగతి సజావుగా సాగుతుంది. చాలామంది స్వార్థ ప్రయోజనాల కోసమో, వ్యాపార లావాదేవీల కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో మనుషులతో సంబంధాలు మంచిగా ఉండాలని కోరుకుంటారు. ఇలాంటి సంబంధాల వల్ల మనుషుల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు ఉండవు. అందుకే మానవులంతా ఒకే జాతిగా ఐక్యతతో, అభివృద్ధి సాగించే దిశలో ఉండేటట్టు ఉండాలి. మానవత్వం, జాలి, దయ, క్షమాగుణం, దానగుణాలు మనుషులకు సహజగుణాలుగా ఉండాలి. ఇవన్నీ ఉండి సాటి మానవులకు అవసరమైనప్పుడు సాయం చేస్తుంటే చాలు, అదే మనుషుల మధ్య మంచి సంబంధాలకు దారి తీస్తుంది. కష్టాల్లో ఉన్నపుడు వారి కన్నీళ్లను తుడిచి వారికి అవసరమైన సాయం చేసినప్పుడే మనం మనుషులుగా మిగులుతాం. మానవత్వంతో మెలగడమంటే ఇదే. అయితే రానురాను మనుషుల్లో మానవత్వం కనుమరుగవుతుంది. మనుషులమనే విషయాన్ని మరిచి మృగాల్లా మారిపోతున్నారు. నోరులేని అమాయక అడవి బిడ్డల్ని సైతం తమ స్వార్థప్రయోజనాలకు వాడుకుంటున్నారు. చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనే దీనికి నిదర్శనం. సాటి మానవులను తనలాంటి వారు అని గుర్తించక వారిని నీచంగా చూస్తున్నారు. హింసించి ఆనందిస్తున్నారు. ఇలాంటి వారిలో మృగాలు తప్ప మనుషులు ఎలా కనిపిస్తారు? ఈ విషయాన్ని ఎవరికి వారు ఆలోచించుకుని ఆత్మపరిశీలన చేస్తే అర్థమవుతుంది. 'మానవసేవే మాధవసేవ' అన్నట్లుగా మానవులందరూ మిత్రులవ్వాలంటే ఒకరికోసం ఒకరు నిలబడాలి. అదే జీవన సంబంధం. శరీరం శాశ్వతం కాకపోవచ్చు. మనం చేసే చర్య శాశ్వితం. ఎపుడైతే మానవత్వం మరిచిపోతామో అపుడు అన్యాయం పెచ్చు మీరుతుంది. అప్పుడే పిల్లి కూడా పులౌతుంది అనేది నిజమవుతుంది. అణిచివేత నుండే పోరాటం పుడుతుంది. శతాబ్దాలుగా ఇది చరిత్ర చెబుతున్న సత్యం. కనుక మనుషులుగా పుట్టినందుకు అందరూ విలువల్ని పాటిస్తూ మానవీయతతో మెలిగితే చాలు. ప్రపంచంలో ఎలాంటి సమస్యలూ ఉండవు. మనలోని ప్రేమను పెంచుకుంటే మానవత్వం అంకురిస్తుంది. ఆ అంకురమే విచ్చుకుని మానవత్వ పరిమళాలను వెదజల్లుతుంది.

# నైపుణ్యాలను ఎంచుకోవడంపై ఆలోచన చేయండి




మీ అభివృద్ధి దిశగా ప్రయాణాన్ని ప్రారంభించడానికి ముందుగా బలాలు, బలహీనతలను గుర్తించండి. మీరు వేటిలో మెరుగ్గా ఉన్నారు, ఎక్కడ వెనకబడి ఉన్నారో ఆత్మపరిశీలన చేసుకోండి. ఎక్కడైతే మీరు లోటుగా ఉన్నట్లు భావిస్తున్నారో, ఏయే రంగాలలో ఇంకా మెరుగుపడాలని భావిస్తున్నారో వాటిపై దృష్టి సారించండి. దీనికోసం నైపుణ్యాల ఎంపిక కూడా చాలా కీలకమని గుర్తుపెట్టుకోండి. మీ బలాలు, బలహీనతల గురించి సరైన అవగాహన కలిగి ఉంటే, మీరు అభివృద్ధి చేయాలనుకుంటున్న నైపుణ్యాలను ఎంచుకోవడంపై ఆలోచన చేయండి. మీ బలమైన నైపుణ్యాలపై పనిచేస్తూ వాటిని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలనుకుంటున్నారా లేక బలహీనంగా ఉన్న నైపుణ్యాలను సానపెట్టాలనుకుంటున్నారా లేక కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలనుకుంటున్నారా అనేది ముందే నిర్ణయించుకోండి. నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి మార్గాలను వెతకడం వ్యక్తిగత వృద్ధికి మొదటి మెట్టు. మిమ్మల్ని మీరు నవీకరించుకుంటూ ఉంటే మీ లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చు, ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవచ్చు, కెరీర్లో పురోగతి సాధించవచ్చు, జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవచ్చు. కొందరు చదువు పూర్తవగానే ఇక మనం నేర్చుకోవాల్సింది ఏం లేదు అని అనుకుంటారు. కానీ ఇది సరైనది కాదు. నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియ. నేటి పోటీ ప్రపంచంలో ఎంత నేర్చుకున్నా, ఏం నేర్చుకున్నా తక్కువే. జీవితంలో వ్యక్తిగతంగా, వృత్తిగతంగా పురోభివృద్ధి సాధించాలంటే ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి, కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ ఉండాలి. మీ అభివృద్ధి దిశగా ప్రయాణాన్ని ప్రారంభించడానికి ముందుగా బలాలు, బలహీనతలను గుర్తించండి. మీరు వేటిలో మెరుగ్గా ఉన్నారు, ఎక్కడ వెనకబడి ఉన్నారో ఆత్మపరిశీలన చేసుకోండి. ఎక్కడైతే మీరు లోటుగా ఉన్నట్లు భావిస్తున్నారో, ఏయే రంగాలలో ఇంకా మెరుగుపడాలని భావిస్తున్నారో వాటిపై దృష్టి సారించండి. దీనికోసం నైపుణ్యాల ఎంపిక కూడా చాలా కీలకమని గుర్తుపెట్టుకోండి. మీ బలాలు, బలహీనతల గురించి సరైన అవగాహన కలిగి ఉంటే, మీరు అభివృద్ధి చేయాలనుకుంటున్న నైపుణ్యాలను ఎంచుకోవడంపై ఆలోచన చేయండి. మీ బలమైన నైపుణ్యాలపై పనిచేస్తూ వాటిని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలనుకుంటున్నారా లేక బలహీనంగా ఉన్న నైపుణ్యాలను సానపెట్టాలనుకుంటున్నారా లేక కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలనుకుంటున్నారా అనేది ముందే నిర్ణయించుకోండి. మీరు ఏ నైపుణ్యాన్ని ఎంపిక చేసుకున్నా అది మీరు మరింత ప్రభావవంతంగా పనిచేయడానికి, మీ లక్ష్యాన్ని సాధించడానికి, మీ కెరీర్లో ముందుకు సాగడానికి సహాయపడేదై ఉండాలి. మీరు ఎంచుకున్న నైపుణ్యాలపై మీ అంచనా అంత కచ్చితమైనది కాకపోవచ్చు. కాబట్టి ఈ మార్గంలో మీ సందేహాలు తీర్చడానికి, అపోహలను తొలగించడానికి మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, సహోద్యోగులతో మాట్లాడండి. వారు మీకు ఏ నైపుణ్యాలను మెరుగుపరచాలని సిఫార్సు చేస్తారో అభిప్రాయాన్ని అడగండి. ఇక్కడ మీరు ఓ విషయం కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలి. మీ పనితీరు బాగాలేదని మీపై ఎవరైనా విమర్శలు చేస్తే వాటిని వ్యక్తిగత దాడిగా తీసుకోకండి. వారికి విరుద్ధంగా ప్రవర్తించకండి. ఇతరులు చెప్పేది ప్రశాంతంగా వినండి, దానిపై చర్చించండి. ఇతరుల విమర్శలు, సూచనలను తార్కిక దృక్కోణం నుండి విశ్లేషించడానికి ప్రయత్నించండి. అవి సరైన పాయింట్ని హైలైట్ చేస్తున్నాయో లేదో చూడండి. మీరు నిజమేనని భావిస్తే ఆ విమర్శలను స్వీకరించి మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోడానికి సిద్ధం కండి. నిజం కాదనిపిస్తే వదిలేయండి. కానీ ముందు వినడం మాత్రం నేర్చుకోండి. నైపుణ్యాలను నేర్చుకోవడమే కాదు, వీటిని సాధన చేయడం కూడా ముఖ్యమే. ఏ వస్తువునైనా ఉపయోగించకుండా ఉంటే అది కొంతకాలానికి తుప్పుపట్టడమో, పనిచేయకుండానో పోతుంది. నైపుణ్యం అయినా అంతే. మీరు వాడకుండా ఉంచే నైపుణ్యం సాధన చేయకపోతే కొంతకాలానికి నిరుపయోగంగా మారుతుంది. అప్పుడు నేర్చుకుని కూడా లాభం లేదు. కాబట్టి మీరు ఏదైనా ఒక నిర్దిష్ట విషయంలో నైపుణ్యం సాధించాలనుకుంటే నిరంతరం శిక్షణ పొందాలి. ఉదాహరణకు మీరు కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకున్నారు, అప్పుడు ఎవరితోనైనా మాట్లాడితేనే, మీ భావాలను వ్యక్తపరిస్తేనే మీ స్కిల్స్ మరింత మెరుగుపడతాయి. ప్రాక్టీస్ లేకపోతే ఉన్న స్కిల్స్ కూడా పోతాయి.

# పాలనలో పారదర్శకత




ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ)ల సమాచారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా గవర్నమెంట్ ఆర్డర్స్ ఇష్యూ రిజిస్టర్ (జిఓఐఆర్) వెబ్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగినది. ఈ నిర్ణయంతో కీలకమైన ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కలుగుతుంది. జిఓఐఆర్ పోర్టల్ కొత్తదేం కాదు. ఈ వెబ్ పోర్టల్ 2008లో మొట్టమొదట ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చింది. అంతకు ముందు వరకు వివిధ అంశాలపై జిఓలను సంపాదించడం ఒక పెద్ద ప్రహసనంగా ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులు అమలులోకి వచ్చిన నెలల తరువాత కూడా సామాన్యులకు అవి అందుబాటులోకి వచ్చేవి కావు. జిఓఐఆర్ వెబ్‌పోర్టల్ ఆవిష్కరణతో ఆ ఇబ్బందులు కొంత మేర తప్పాయి. రాజశేఖరరెడ్డి అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాధి నేతలు కూడా దీనిని కొనసాగించారు. అయితే, జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది. 2021 ఆగస్టు 15 నుండి జిఓఐఆర్ వెబ్ పోర్టల్‌ను నిలిపి వేసింది. దీంతో ప్రజలతో సంబంధం ఉన్న అనేక ప్రభుత్వ నిర్ణయాలు గుట్టుచప్పుడు కాకుండా అమలులోకి రావడం ప్రారంభమైంది. దీనిపై ప్రజానీకంతో పాటు పలు తరగతుల ఉద్యోగుల్లో సైతం తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. చివరకు హైకోర్టు జోక్యం చేసుకుని ఆదేశాలిచ్చినా ఫలితం దాదాపు శూన్యమే! తాజాగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జిఓఐఆర్ వెబ్‌పోర్టల్‌ను నేటి (గురువారం) నుండే ప్రజలకు అందుబాటులోకి ఉంచాలని నిర్ణయించింది. అయితే, జిఓఐఆర్ వెబ్‌పోర్టల్ పునరుద్ధరణతోనే పాలనలో నూరు శాతం పారదర్శకత వచ్చేసినట్టు, జవాబుదారీతనానికి పెద్దపీట వేసినట్టు జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. నిజానికి ఇది ఆ దిశలో ఒక అడుగు మాత్రమే! గతంలో జిఓఐఆర్ పోర్టల్ ఉన్నప్పటికీ 'కాన్ఫిడెన్షియల్' జిఓలు జారీ అయ్యాయి. గత ప్రభుత్వం కొంత కాలంపాటు ఈ పోర్టల్‌లోనే ఖాళీ పేజీలను ఉంచింది. అందువల్ల పోర్టల్ పునరుద్ధరణతోనే పారదర్శకత వచ్చేసినట్లు కాదు. దానిలో అన్ని రకాల జిఓలను ఏమాత్రం దాపరికం లేకుండా ప్రభుత్వం విడుదల చేయగలగాలి. అప్పుడు కూడా పారదర్శకత వచ్చినట్టు కాదు. 'పాలనలో పారదర్శకత' అంటే మరింత విశాలమైన అర్థంతో కూడుకున్నది! పారదర్శకత సుపరిపాలన యొక్క ప్రధాన సూత్రం. పారదర్శకత అంటే కేవలం సమాచారాన్ని పంచుకోవడం మాత్రమే కాదు. మరింత 'ఓపెన్'గా వ్యవహరించడం! అంటే, తీసుకున్న నిర్ణయాలను తెలియచేయడం మాత్రమే కాదు! నిర్ణయాలు తీసుకోక ముందే చర్చించడం. నిర్ణయాలను ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది? ఆ ప్రతిపాదన మీద ఎవరెవరు ఎలా స్పందించారు? భవిష్యత్ పరిణామాలేంటి అన్న అంశాలను కూడా అందుబాటులోకి ఉంచడం! కచ్చితమైన సమాచారాన్ని సకాలంలో, సంపూర్ణంగా, బాధ్యులైన వారి ద్వారా ప్రజలకు అందించడం కూడా సుపరిపాలనలో భాగమే! అప్పుడే ఆ సమాచారాన్ని పౌరసమాజం సమర్ధవంతంగా వినియోగించగలుగుతుంది. ఒక్క జిఓ లకే కాదు. అన్ని రకాల ప్రభుత్వ నిర్ణయాలకు, కార్యక్రమాలకూ ఇది వర్తిస్తుంది. అంతర్రాష్ట్ర సమస్యలు, కేంద్రం నుండి ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన మొదలు రాజధాని నిర్మాణం వంటి అంశాలను అఖిలపక్షంలో చర్చించి అన్ని రాజకీయ పార్టీలు, సంస్థల ఉమ్మడి అభిప్రాయాన్ని సాధించడం కూడా పారదర్శక పాలనలో భాగమే. ఈ విషయంలో కోవిడ్, వరదల వంటి వాటితో పాటు ఇటీవల వయనాడ్ విలయం వరకు అనేక సందర్భాల్లో కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆదర్శం.

విశాఖలో భూ కబ్జాలపై గతంలో టిడిపి తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వాలు ప్రత్యేక దర్యాప్తు బృందాల్ని (సిట్) నియమించాయి కాని వాటి నివేదికలను బహిర్గతం చేయలేదు. ఇప్పటికైనా వాటిని వెల్లడించాలి. కార్మికుల ప్రాణాలు బలిగొంటున్న ప్రమాదాలు, వాటిని అరికట్టడానికి వివిధ కమిటీలు చేసిన సిఫార్సులు లోకానికి తెలియాలి. ఇలా ప్రజలకు అవసరమైన ప్రతి అంశం (దేశ భద్రతకు ముప్పు ఉంటే తప్ప) ప్రజల ముందుకు రావాలి. విస్తృతంగా చర్చ జరగాలి. అలా జరిగేట్టు చూసే బాధ్యత ప్రభుత్వానిదే! పారదర్శకతకు పట్టం, జవాబుదారీతనానికి పెద్ద పీట అప్పుడే!